నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 17, ఏప్రిల్ 2026 16 పేజీలు



# కొనసాగుతున్న.. ప్రతిష్టంభన

## తొలగని ఉత్కంఠ

ఫలించని చర్చలు
కొనుగోలు కేంద్రాలకు తన్నుకొస్తున్న ధాన్యం
క్షేత్రస్థాయిలో జరుగుతున్న కేంద్రాల ప్రారంభోత్సవాలు
తూకాలు జరగని ధాన్యం కొనుగోళ్లు
కర్షకులకు తప్పని కన్నీళ్లు
మిల్లుల ట్యాగింగ్ జరిగిందని సివిల్ సప్లై శాఖ స్పష్టం
సమస్యలను పరిష్కరించే వరకు ధాన్యాన్ని దించుకోబోమన్న మిల్లర్లు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభ దశలోనే తీవ్ర ప్రతిష్టంభనకు గురవడంతో అన్నదాతలు ఆందోళనలో మగ్గుతున్నారు. అధికార యంత్రాంగం ఒకవైపు కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలను వేగంగా నిర్వహిస్తుండగా, మరోవైపు క్షేత్రస్థాయిలో మాత్రం తూకాలు ప్రారంభం కాకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చింది. రైతులు కేంద్రాలకు తరలించిన ధాన్యం రోజురోజుకు పేరుకుపోతుండటంతో సమస్య తీవ్రత పెరుగుతోంది.జిల్లాలో మొత్తం 351 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.



2 లో..



ఇందులో ఎఫ్ పిఓ పర్యవేక్షణలో 15 ,మెప్మా పర్యవేక్షణలో మూడు, ఐకెపి పర్యవేక్షణలో 154 ,పిఎసిఎస్ ఆధ్వర్యంలో 179 సెంటర్లను నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ పరిపాలన అనుమతులు ఇచ్చారు. ఇప్పటికే ఎక్కువ కేంద్రాలు ప్రజాప్రతినిధులు, అధికారులు చేతుల మీదుగా ప్రారంభమయ్యాయి. కానీ కొనుగోలు ప్రక్రియలో కీలకమైన మిల్లుల అనుసంధానం (ట్యాగింగ్) అంశం పూర్తిగా సజావుగా అమలుకాకపోవడంతో కొనుగోళ్లు నిలిచిపోయాయి. సివిల్ సప్లై శాఖ వ ర్గా ం మిల్లుల ట్యాగింగ్ పూర్తయిందని ప్రకటించినప్పటికీ, మిల్లర్లు దీనిని ఖండిస్తూ తమ సమస్యలు పరిష్కారం కానంతవరకు ధాన్యాన్ని దించుకోబోమని తేల్చిచెబుతున్నారు.ప్రస్తుతం జిల్లాలో పంట కోతలు వేగంగా పూర్తవుతున్నాయి.

# అవినీతికి కరెంట్ షాక్

**దేవరకొండలో ఏసీబీ మెరుపు దాడి**

30 వేల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ విద్యుత్ శాఖ ఏడీఈ




2 లో..

దేవరకొండ, ఏప్రిల్ 16,ప్రభాతవార్త : దేవరకొండలో అవినీతిపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మెరుపుదాడి నిర్వహించి, విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీఈ) సిరికొండ సైదులును రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 30 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఉండగా ఆయనను అదుపులోకి తీసుకోవడం సంచలనం రేపింది. ఘటన వివరాలు ఇలా ఉన్నాయి:



## ఇందిరమ్మ ఇల్లు కోసం కలెక్టర్ ఎదుట మహిళ

# ఆత్మహత్యాయత్నం

**మునగాల, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త) :** ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సమక్షంలో మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఓ మహిళఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనగురువారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, స్థానిక రైతు వేదికలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి, ప్రణాళిక మండల స్థాయి సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు.

2వ పేజీలో..



# ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళిక

**తప్పిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు**
**ఈనెల 20 నుంచి నిర్వహణ**
**విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించేలా చర్యలు**

**ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) :** ఇంటర్మీడియట్‌లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ఈ వేసవిలో ప్రత్యేక తరగతులను నిర్వహించేందుకు ఉన్నత విద్యాశాఖ అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పరీక్షల్లో తప్పిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులను నిర్వహించేలా చర్యలు చేపట్టారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతూ ఇంటర్మీడియట్లో తప్పిన విద్యార్థులంతా పాస్ అయ్యేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా కొనసాగింది. రెగ్యులర్, వృత్తి విద్యా కోర్సుల్లో సైతం బాలికల ఫలితాల శాతం అధికంగా ఉంది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఫలితాల్లో బాలికలే అగ్రభాగాన నిలిచారు.



2 లో..

# కొనసాగుతున్న ప్రతిష్టంభన..

మొదటి పేజీ తరువాయి..

రైతులు తాము పండించిన ధాన్యాన్ని ట్రాక్టర్లు, ఆటోలు, లారీల ద్వారా కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. అయితే అక్కడ తూకాలు జరగకపోవడంతో రోజులు గడుస్తున్నా అమ్మకం జరగడం లేదు. కేంద్రాల వద్ద ధాన్యం రాశులు పెరుగుతూ ఉండటంతో నిల్వ సమస్యలు తలెత్తుతున్నాయి. ఎండలు తీవ్రంగా ఉండటం, ఎప్పుడైనా వర్షాలు పడే అవకాశం ఉండటంతో రైతుల్లో ఆందోళన మరింత పెరుగుతోంది. మరోవైపు రా రైస్, బాయిల్డ్ రైస్ వ్యవహారం కూడా కొనుగోళ్లకు అడ్డంకిగా మారింది. మిల్లర్లు ప్రధానంగా బాయిల్డ్ రైస్‌కే ప్రాధాన్యం ఇస్తుండగా, రైతులు తీసుకువస్తున్న రా రైస్‌ను స్వీకరించడంలో నిరాసక్తత చూపుతున్నారని సమాచారం. కేంద్రాల వద్ద రోజులు గడుపుతున్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉండగా ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఆత్మకూరు ,మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల ,ఆలేరు ,మోటకొండూర్ , భువనగిరి తదితర మండలాల్లో పరిధిలో భారీ ఎత్తున కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తుకాల కోసం తరలివచ్చింది .కొంతమంది రైతులు అప్పులు చేసి పంట పండించగా, ఇప్పుడు అమ్మకాలు జరగకపోవడంతో ఆర్థికంగా కుదేలవుతున్నారు. పంటను అమ్మకపోతే రుణాలు తీర్చలేమన్న ఆందోళన వారిని వెంటాడుతోంది. ఇప్పటికే అధికారులు, మిల్లర్ల మధ్య పలుమార్లు చర్చలు జరిగినప్పటికీ అవి ఫలితం ఇవ్వలేకపోయాయి. సమస్యల పరిష్కారంపై స్పష్టత రాకపోవడంతో కొనుగోళ్లు ఎప్పుడు ప్రారంభమవుతాయో అన్న అనిశ్చితి నెలకొంది. రైతు సంఘాలు వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలని, కొనుగోళ్ల తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు పెరిగిపోతుండగా, పరిస్థితి నియంత్రణలోకి రాకపోతే జిల్లాలో పెద్ద ఎత్తున రైతు ఆందోళనలు చెలరేగే అవకాశాలు కనిపిస్తున్నాయి. రైతుల కష్టానికి తగిన ఫలితం అందించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళిక

మొదటి పేజీ తరువాయి..

ఈ క్రమంలో మే 13 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటి నుంచే ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి అందరూ ఉత్తీర్ణుల య్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈనెల 20 నుంచి సూర్యాపేట జిల్లాలోని ఎనిమిది ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రత్యేక తరగతుల నిర్వహణకు కార్యాచరణ రూపొందించారు. వారంలో రెండు నమూనా పరీక్షలను నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 3,229 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 2,274 మంది విద్యార్థులు తప్పారు. జిల్లాలో 8 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉండగా కొన్ని కాలేజీల్లో నేరుగా తరగతులను నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. మరి కొన్ని కాలేజీల్లో ఆన్లైన్ తరగతులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. 202526 విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇంటర్ బోర్డు అధికారులు ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అమలు చేశారు. లెక్చరర్లు, విద్యార్థులకు ఎఫ్ఆర్ఎస్ పకడ్బందీగా అమలు చేశారు. దీంతో విద్యార్థుల హాజరు శాతం పెరిగింది. అయినప్పటికీ పరీక్షల్లో విద్యార్థులు ఫెయిల్ కావడంతో ప్రత్యేక తరగతుల నిర్వహణ తప్పడం లేదు. జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 8,184 మంది విద్యార్థు లు పరీక్షలు రాయగా 4,955 మంది ఉత్తీర్ణత సాధించారు. 3,229 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 7,468 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 5,174 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా 2,294 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. మే 10 వరకు ప్రత్యేక తరగతులను ఫెయిల్ అయిన విద్యార్థులకు నిర్వహించి మే 13 నుంచి జరిగే అడ్వాన్సుడు సప్లమెంటరీ పరీక్షలకు సిద్ధం చేయనున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల ప్రధాన ఆచార్యులతో సమావేశాలు నిర్వహించి ఈనెల 20 నుంచి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించేలా చూడాలని ఆదేశాలు ఇవ్వనున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. విద్యా సంవత్సరం వృధా కాకుండా ఉండేందుకు ఈ ప్రత్యేక తరగతులు విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రత్యేక తరగతులకు హాజరయ్యేలా చూడాలని లెక్చరర్లు కోరుతున్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి జూనియర్ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ముందస్తుగా ప్రచారం చేస్తున్న జూనియర్ లెక్చరర్లు మరోవైపు ఇంటర్లో ఫెయిల్ అయిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నారు. జిల్లాలో ఈ విద్యా సంవత్సరం ఇంటర్ ఫలితాలు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పెరిగాయి. ప్రత్యేక తరగతులకు విద్యార్థులు హాజరు కాకపోతే ఫెయిల్ అయిన విద్యార్థులతో ఒక వాట్సాప్ గ్రూపు క్రియేట్ చేసి ఆన్లైన్ క్లాసులు నిర్వహించేందుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ ప్రత్యేక కార్యాచరణతో ఇంటర్లో తప్పిన విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించాలన్నదే ఇంటర్ బోర్డ్ అధికారుల లక్ష్యం. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. పదవ తరగతి ఫలితాలు ప్రకటించిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కాలేజీల లెక్చరర్లు ప్రచార పర్వం ప్రారంభించనున్నారు. పదవ తరగతి ఫలితాలు అధిక శాతం వస్తే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కూడా విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం లేకపోలేదు. మధ్యాహ్న భోజన పథకం అమలు ప్రభుత్వ జూనియర్ కాలేజీల బలోపేతానికి ఎంతగానో తోడ్పడుతుంది. ప్రాథమిక, సెకండరీ, ఉన్నత విద్య బలోపేతానికి, పటిష్టపరిచేందుకు ప్రభుత్వము అన్ని రకాల చర్యలు చేపడుతుంది.

# అర్హులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు

## భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్16:** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చేయడానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు.ఆయన గురువారం కిన్నెర కల్యాణ మండపంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండల స్థాయి సమీక్ష సమావేశంలోపాల్గొని మాట్లాడారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో సమస్యలను గుర్తించి పరిష్కరించే ప్రక్రియ వేగవంతమవుతోందన్నారు. ఇప్పటికే గ్రామసభలు నిర్వహించడం, సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు విధులు సమర్థంగా నిర్వహిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందనిఅన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో



సమగ్ర పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ముందస్తుగా బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నిర్దేశిత మెనూను కచ్చితంగా పాటించేలా పాఠశాలల్లో పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యను మధ్యలో ఆపివేసిన (డ్రాప్అవుట్) విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్చే చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని, వేసవి తీవ్రత దృష్ట్యా ప్రధాన కూడళ్లలో, కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలకు సేవలు అందించేలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు .సంక్షేమ పథకాల అమలులో అర్హులైన వారికి మాత్రమే లబ్ది చేకూరేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమనిఅన్నారు.అనంతరం 24 ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలకు రెండు కోట్ల 16 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును, అంగనవాడి టీచర్లకు మొబైల్ ఫోన్లను అందజేశారు. తొలుత మండలంలో రహదారుల భద్రత అరైవ్ అ లైవ్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, మిషన్ భగీరథ, ఇరిగేషన్, మహిళ సంఘాలు వంటి వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను అధికారులు సభలో తెలియజేయగా మండలంలోని సర్పంచులు తమ గ్రామాలలో నెలకొన్న సమస్యలను పిఒ దృష్టికి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి స్వర్ణలత లేనినా, తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీవో వెంకటేశ్వర్లు,అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలు, ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు, అంగన్వాడీ టీచర్లు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు కోసం కలెక్టర్ ఎదుట మహిళ ఆత్మహత్యాయత్నం

మొదటి పేజీ తరువాయి..

అనంతరం మరో కార్యక్రమానికి హాజరుకావడానికి వెళ్లే క్రమంలో, మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన కోట సునీత తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చింది. తన పేరుతో 2008 సంవత్సరంలో మంజూరైన ఇందిరమ్మ ఇంటిని తన ప్రమేయం లేకుండా అదే పేరుగల మరో మహిళకు కేటాయించారని, ఇప్పటికే రూ.28 వేల బిల్లులు డ్రా చేసినట్లు ఆమెఆరోపించింది. ఈ విషయాన్ని పలుమార్లు జిల్లా, మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేసింది.తనకు నేటికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె, మరోసారి కలెక్టర్ దృష్టికి విషయం తీసుకెళ్లే క్రమంలో అసహనానికి లోనై తన చేతి సంచిలో తెచ్చుకున్న పురుగుల మందును సేవించింది. దీంతో సమావేశ ప్రాంగణంలో ఒక్కసారిగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.మహిళను అడ్డుకునే క్రమంలో ఆమె వద్ద ఉన్న పురుగుల మందు చిందడంతో, పక్కనే ఉన్న కలకోవ గ్రామానికి చెందిన విబికే పనస లక్ష్మయ్యతో పాటు కలెక్టర్ భద్రతా సిబ్బంది కళ్లలో పడటంతో వారు అస్వస్థతకు గురయ్యారు.వెంటనే సమావేశ స్థలంలో ఉన్న సీఐ రామకృష్ణారెడ్డి స్పందించి బాధిత మహిళ సునీతను పోలీసు వాహనం లో హుటాహుటిన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య సహాయం అందించారు. చికిత్స అనంతరం ఆమె ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు సమాచారం.

# డ్రైవర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

## ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు తప్పనిసరి

## జిల్లా ఎస్పీ అక్షాంష్ యాదవ్

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం భువనగిరి పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లు, పాఠశాలల బస్సు డ్రైవర్లు, హెవీ వెహికల్ డ్రైవర్ కు చావా ఫౌండేషన్, ఫరెక్ట్ హై విజన్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ అక్షాంష్ యాదవ్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ, డిఎస్ పి రవీందర్, ట్రాఫిక్ డిఎస్ పి ప్రభాకర్ రెడ్డి, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్,మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు లు హాజరయ్యారై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ విధిగా ఆరు నెలలకు ఒకసారి కంటి చూపుకు సంబంధించిన పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత విషయంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రూల్స్ ను అధికమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కంటి పరీక్షలు నిర్వహించిన డ్రైవర్లు కళ్లద్దాలను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

# అవినీతికి కరెంట్ షాక్

మొదటి పేజీ తరువాయి..



గత ఏడాది అక్టోబర్ 29న కురిసిన భారీ వర్షాలు, తుఫాను కారణంగా కంబాలపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని 33/11 కెవి విద్యుత్ లైన్ తీవ్రంగా దెబ్బతింది. అనంతరం ఆ లైన్ పునరుద్ధరణ పనులను ఒక కాంట్రాక్టర్ పూర్తి చేశారు. ఈ పనులకు సంబంధించిన సుమారు రూ.10 లక్షల బిల్లును ప్రాసెస్ చేసి, ఉన్నతాధికారులకు పంపించాల్సిన బాధ్యత ఏడీఈ సైదులుదే.అయితే బిల్లును ముందుకు పంపేందుకు ప్రతిఫలంగా సైదులు రూ.30,000 లంచం డిమాండ్ చేసినట్లు తెలిసింది. లంచం ఇవ్వడం ఇష్టం లేని కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి ప్రణాళిక ప్రకారం గురువారం కాంట్రాక్టర్ నగదు అందజేస్తుండగా, ముందుగానే మాటు వేసిన ఏసీబీ నల్గొండ రేంజ్ అధికారులు సైదులును రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.నిందితుడి వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం సైదులను అరెస్ట్ చేసి, హైదరాబాద్ నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# మెడికల్ విద్యార్థుల సమస్యలకు వెంటనే పరిష్కరించాలి

### నేడే హలో మెడికో పేరెంట్స్- ఛలో వరంగల్

### మెడికో పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పానుగుళ్ళ సుజాత



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన మెడికో పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పానుగుళ్ళ సుజాత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈనెల 17న వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయంను ముట్టడించేందుకు హలో మెడికో పేరెంట్స్ – ఛలో వరంగల్ కార్యక్రమానికి ఆమె పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బీ, సీ కేటగిరీల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, 4.5 సంవత్సరాలకు తీసుకోవాల్సిన ఫీజును 5 సంవత్సరాలకు పెంచి విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే హాస్టల్ ఫీజులు కూడా భారీగా వసూలు చేస్తూ కనీస వసతులు కల్పించడం లేదన్నారు. ప్రత్యేకంగా అమ్మాయిల హాస్టళ్లలో శుభ్రత, భద్రత లోపించడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొన్ని చోట్ల ఆత్మహత్యలకు దారితీస్తున్న పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటినీ అరికట్టేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలోని మెడికో పేరెంట్స్ అందరూ భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# సమతుల పోషకాహారంతో ఆరోగ్యం వృద్ధి

### మండల ప్రత్యేకాధికారి శ్రవణ్ కుమార్

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** నిత్య జీవితంలో సమతుల పోషకాహారం భుజించడం ద్వారా ఆరోగ్యం వృద్ధి చెందుతుందని మండల ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ తెలిపారు. చిట్యాల పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో 8వ పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోషణ్ పక్వాడాపై నిర్వహించిన అవగాహన సమావేశానికి తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీఓ ఎస్సీ జయలక్ష్మితో కలిసి మండల ప్రత్యేకాధికారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో 3 నుంచి 6 సంవత్సరాల చిన్నారులకు పోషకాహారంతో పాటు పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు కలిగిన ఆకుకూరలు, చిరుధాన్యాలు, పండ్లు, కూరగాయలు, గుడ్లు, పాలు, రాగులు, సజ్జలు, బెల్లంతో పాటు అంగన్వాడీలో లభించే వాటితో తయారు చేసిన ఆహార పదార్థాలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలను విని యోగించడం ద్వారా విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజ లవణాలు లభించి రక్తవృద్ధి, ఎదుగుదల, రోగనిరోధక శక్తి పెరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ గంపల మనోహర్, మండల వైద్యాధికారి డాక్టర్ ఈ. వెంకటేశం, ఎంఈఓ సైదా నాయక్, వెలిమినేడు పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నరసింహ, ఎస్ఐ మామిడి రవికుమార్, విద్యుత్ శాఖ ఏఈ రవీందర్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఏఈ సంతోష్ కుమార్, పంచాయతీ రాజ్ ఏఈ సందీప్ రెడ్డి, పశువైద్యాధికారి జడల అమరేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు నర్రా వినోద మోహన్ రెడ్డి, సర్పంచులు ఫోరమ్ అధ్యక్షుడు కాటం వెంకటేశం, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులకు ప్రయోజనం

**నకిరేకల్, ప్రభాతవార్త .ఏప్రిల్ 16,**



ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ చెవుగోని రజితశ్రీనివాస్ అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ఎల్‌బీసీ కాలువ పక్కన ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు ఆమె గురువారం కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ధాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని కోరారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు యాసారపు వెంకన్న, కందాల భిక్షం రెడ్డి, గర్షకోటి సైదులు, బానోతు వెంకన్న, గడ్డం లక్ష్మీనరసింహ స్వామి, కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, చౌగోని గిరి, పిఎసిఎస్ సీఈవో జగన్మోహన్ రెడ్డి .ముఖ్య కార్యదర్శి నాగరాజు. సైదులు. ఐకేపీ కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి సేవా స్ఫూర్తితో.. విద్యార్థులకు పాదరక్షలు, పెన్నులు పంపిణీ

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** చిట్యాల మండలం వనిపాకల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పుట్టపర్తి సత్యసాయి బాబా వర్ధంతిని ఆరాధన మహోత్సవ కార్య క్రమాన్ని చిట్యాల భజన మండలి, సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి బాబా చిత్రపటానికి సంస్థ కన్వీనర్ చందా నాగలక్ష్మి పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భజన మండలి, సత్య సాయి సేవా సంస్థ తరఫున పాఠశాలలో చదువు తున్న 76 మంది విద్యార్థులకు పాదరక్షలు, పెన్నులు, స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ సేవే పరమ ధర్మం అని సత్యసాయి బాబా బోధించిన మార్గంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నా మన్నారు. విద్యార్థు లందరూ కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. చిన్ననాటి నుంచే సేవా భావం అలవాటు చేసు కోవాలని, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు కౌసల్య, సంస్థ సభ్యులు మేడి శెట్టి రూప్ని, నాగమణి, జానమ్మ, విజయ, జ్యోతి మేడం, స్పందన, శివకోటి దివ్య, లక్ష్మి, ఉపాధ్యాయులు శంకర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, సబిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ

### ముగ్గురికి తీవ్ర గాయాలు.

**త్రిపురారం,ఏప్రిల్16. ప్రభాతవార్త:.** గుర్తు తెలియని వాహనం మోటార్ బైక్ ను ఢీ కొట్టిన ఘటన గురువారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన భైరం పెద్ద భిక్షం అతని భార్య లక్ష్మమ్మ పగడాల ప్రకాష్ లు మిర్యాలగూడ నుండి త్రిపురారం కి వస్తుండగా గ్రామ శివారులోని వెంకట సాయి రైస్ మిల్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వారికి తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. 108 వాహనం ద్వారా వారిని మిర్యాలగూడ ప్రాంతీయ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు. క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం నల్గొండ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు బంధువులు తెలిపారు. క్షతగాత్రుల వద్ద 49 వేల రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకు అందించి 108 సిబ్బంది కోటి, వీరాంజనేయులు తమ నిజాయితీని చాటుకున్నారు. బంధువు భైరం కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కైగూ రినరేష్ తెలిపారు.

**ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ పోయినవి**

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మక్కల బాలమ్మ భర్త వెంకన్న కు చెందిన సర్వే నెం.186/ఇ, బ్లాక్ నెం.18 లోని 160 1/2 చ.గ ఖాళీ స్థలం లింక్ డాక్యుమెంట్స్ నెంబర్ 1. 2663/2008 2. 3241/20093. 482/20094. 3435/2013 27.03.2026న జిరాక్స్ కోసం మోటార్ సైకల్‌పై వెళ్తుండగా పోయినవి. దొరికినవారు 9010903693కి ఫోన్ చేసి తెలపగలరు.

# నేరాలు-దారుణాలు



## కారు అదుపు తప్పి ఇద్దరు మృతి

### ముగ్గురికి గాయాలు.



**తిరుమలగిరి ఏప్రిల్ 16 ప్రభాతవార్త.** తిరుమలగిరి మండలంలోని చింతల కుంటతండా పరిధిలోని యువకులు కారులో వెలిశాలకు వెళుతున్న గ్రామంలో జీబి తండామధ్య కారు ప్రమాదం జరిగింది ఆ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందగా ముగ్గురికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతలకుంట తండా నుండి వెలిశాలకు వెళుతున్న క్రమంలో జీబి తండా వద్ద లారీని ఓవర్టేక్ చేసే సమయంలో కారు అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ సంఘటనలో నవీన్ అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపారు వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## చౌటుప్పల్ రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

### మరొక్కరికి తీవ్ర గాయాలు

**చౌటుప్పల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త** చౌటుప్పల్ పట్టణ శివారులోని వలిగొండ క్రాస్ రోడ్డు వద్ద గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన ప్రమాద సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన ఇడం మల్లేష్ వంటలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గురువారం రామన్నపేట మండలంలోని ఎన్నారం గ్రామంలో వంటలు చేసేందుకు యాదమ్మ(50) అనే మహిళను తీసుకెళ్లాడు. పని ముగించుకొని అనంతరం ద్విచక్ర వాహనంపై యాదమ్మతో కలిసి చౌటుప్పల్ కు తిరుగు పయనమయ్యారు. వలిగొండ క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారి దాటుతుండగా హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే కంటైనర్ లారీ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో మోటారు సైకిల్ పై నుంచి ఇరువురు ఎగిరి కింద పడిపోయారు. యాదమ్మ (50) కంటైనర్ లారీ టైరు కింద ఇరుక్కుపోయి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. మల్లేష్(56)కు తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో మృతి చెందిన యాదమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. జరిగిన సంఘటనపై చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్ ఆదర్యంలో ఎస్ ఐ నర్సిరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR MEDCHAL- MALKAJGIRI DIST AT: MEDCHAL.**

**ABR.CF NO : 234 OF 2025**

Between :

**M/s. KAPIL CHITS (HYD) PVT. LTD.** KSET05R-10, SUCHITRA X ROAD-2 CAO Branch. **...DISPUTANT**

AND

**Mr. GAJULA AJAY KUMAR & OTHERS ...OPPONENTS**

To,

1. **Mr. Gajula Ajay Kumar,** S/O. G Murali, Aged About : 32 Years, Occ: Reporter, Emp Id No.Nlgc0428, Etv Telangana Information & Public Relations Dept, Devarakonda Constituency, Nalgonda, Telangana .R/O: H.No. 9-61, OLD Shivalayam Road, Devarakonda, Nalgonda, Telangana, India, 508248.
2. **Mr. Domakonda Hari Prasad,** S/O. Ramalingaiah, Aged About : 47 Years, Occ: Mechanic2, Staff No. 272846, Ts Rtc Dilsuknagar Depot, Telangana, R/O: H.No. 11-801, Ganeshnagar, Devarakonda, Nalgonda, Telangana, India, 508248.
3. **Mr. Boinpally Srinivas Goud,** S/O. Ramaswamy Goud, Aged About :35 Years, Occ: Officer, Emp Id No. 6635, Engineering Department, Callibration Sez Jadcherla Sml Unit Iv, Sez Pollepally, Mbnr, T S. R/O: H.No. 3-B, Subashnagar, Kalwakurthy, Mahabub nagar, Telangana, India, 509324.
4. **Mr. Munagala Sravan,** S/O. Ganesh, Aged About :26 Years, Occ: Executive, Emp Id No. 269104, Bharti Airtel Ltd, Sales Department, Old Regime, Vijayawada, Andhra Pradesh. R/O: H.No. 13-149, Ganeshnagar, Devarakonda, Nalgonda, Telangana, India, 508248.
5. **Ms. Vigrahala Sravani,** D/O. Sarvaiah, Aged About :28 Years, Occ: Senior Research Analyst, Emp Id No. 32629, Content Operations, India - Cc - Etfs, Factset Systems India Pvt Ltd, Hyderabad, Telangana. R/O: H.No. 9-11, Gandhi Bazar, Devarakonda, Nalgonda, Telangana, India, 508248.
6. **Mr. Gajula Vinay Kumar,** S/O. Murali, Aged About :34 Years, Occ: Business, Vinay Mobiles At Bus Stand, Devarakonda, Nalgonda, Telangana. R/O:H.No.9-61, Old Shivalayam, Devarakonda, Nalgonda, Telangana, India,508248.
7. **Ms. Adari Veena,** D/O. Srinivasulu, Aged About :33 Years, Occ: Ps-Wife. R/O:H.No. 9-61, Old Shivalayam, Devarakonda, Nalgonda, Telangana, India, 508248.

Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of **Rs. 9,79,293/-.** You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the **12-05-2026 at 1:00 PM** failing which the matter will be decided exparte in accordance with law.

//BY ORDER OF THE APPELLATE AUTHORITY//

**J. SRINIVAS REDDY, ADVOCATE,**
Hyderabad.

## నియోజకవర్గంగా ప్రకటించాలని వినతి

నడిగూడెం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

:మండలానికి ఉన్న చారిత్రక, పరిపాలనా ప్రాధాన్యతను పరిగణనలోకి తీసుకుని, కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా నడిగూడెం ప్రాంతాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ప్రకటించాలని కోరుతూ గురువారం తహసీల్దార్ సూరయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నడిగూడెం నియోజకవర్గ సాధన ఉద్యమ కమిటీ చైర్మన్ బెల్లంకొండ నవీన్ మాట్లాడుతూ నడిగూడెం ప్రాంతం 19వ శతాబ్దం చివరి నుండి 20వ శతాబ్దం ప్రారంభం వరకు నాయని వంశానికి చెందిన రాజా నాయని వెంకట రంగారావు పాలనలో ఒక ప్రధాన పరిపాలనా కేంద్రంగా వెలుగొందిందన్నారు. ఆ కాలంలో నిర్మించబడిన నడిగూడెం కోట ప్రాంతీయ పరిపాలన, న్యాయ వ్యవస్థ, సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్రబిందువుగా నిలిచిందని తెలిపారు. అలాగే భారత జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య నడిగూడెం రాజా ఆస్థానంతో సంబంధం కలిగి ఉన్నారని, 1921లో విజయవాడలో జరిగిన అఖిలభారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో భారత జాతీయ జెండా నమూనాను సమర్పించిన చారిత్రక నేపథ్యం నడిగూడెం ప్రాంతానికి ప్రత్యేక గౌరవాన్ని తెచ్చిపెడుతుందని



అన్నారు. తెలుగు భాషాభివృద్ధికి ఈ ప్రాంతమే మొదటి అడుగు రాజానాయని వెంకట రంగారావు కొమ్మరాజు వెంకట లక్ష్మణరావు తెలంగాణలో గ్రంథాల ఉద్యమానికి కృషి చేశారని అన్నారుఈ కార్యక్రమంలో మండల భారత రాష్ట్ర సమితి నాయకులు భోనగిరి ఉపేందర్, సూర్యాపేట జిల్లా ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్, చల్లా సతీష్ మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు స్థానిక ప్రజలు పాల్గొని తమ మద్దతు తెలిపారు. నడిగూడెం నియోజకవర్గం ప్రజల ఆకాంక్ష అని ప్రభుత్వం వెంటనే స్పందించాలి అని బెల్లంకొండ నవీన్ పేర్కొన్నారు.

## నేడు డిసిసిబి బ్యాంకు ప్రారంభోత్సవం

చిలుకూరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

:మండల కేంద్రంలోని పాత చిలుకూరు వెళ్లే రోడ్డులో నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ బ్రాంచ్ ను ( డిసిసిబి) కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణ గురువారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు, మండలంలోని ప్రజలు, ఖాతాదారులు డి సి సి బి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నేత్ర శస్త్ర చికిత్స శిబిరం



నడిగూడెం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

:మండలంలోని రత్నవరం గ్రామంలో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం లో కంటి పరీక్షలు, శస్త్ర చికిత్స శిబిరం గురువారం నిర్వహించారు. 100 మంది ని పరీక్షి ంచి వారిలో 30 మందికి కేటరాక్ట్ ఆపరేషన్ కొరకు లయన్స్ కంటి ఆసుపత్రికి సూర్యాపేట కి సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో రత్నవరం గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, వార్డు మెంబర్స్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కాంట్రాక్టు ఉన్నవారి ఆపరేషన్ చేయించి ఉచితంగా చేయడం స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ వారిని ప్రత్యేకంగా గ్రామ సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రాజు మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్ష ప్రచార సమితి నూతన కమిటీ ఎన్నిక

కోదాడ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం నందు గురువారం అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో, ఆలయ ప్రధాన కార్యదర్శి చల్లా రామ్మూర్తి సమక్షంలో కోదాడ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులుగా చిరుమామిళ్ల చంద్రశేఖర్, బెజవాడ శ్రీను, కోశాధికారిగా యత్తపు యశ్వంత్, ప్రచార కార్యదర్శి గా గోపారపు ఉపేందర్, ఉపాధ్యక్షులుగా గురుమూర్తి, వెంకటేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత నాలుగు సంవత్సరాలుగా కోదాడ ప్రచార సమితికి అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించిన వంగవేటి నాగరాజు జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ బాధ్యులు మాట్లాడుతూ ప్రచార సమితి ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్గనైజర్ జగిని ప్రసాద్, పలువురు గురుస్వాములు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సంతాపం

నడిగూడెం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

:మండలంలోని కరివిరాల గ్రామ మాజీ సర్పంచ్ ఎం. ముత్తమ్మ మృతి పట్ల కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సంతాపం తెలిపారు. గురువారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి కరివిరాల గ్రామ సర్పంచ్ మారోజు పార్వతమ్మ, ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, మండల సమన్వయ నాయకులు అనంతుల ఆంజనేయులు, కురాకుల కృష్ణమూర్తి, నలమాద నారాయణరావు ,పోటు ప్రసాద్, షేక్ జలీల్, గురుమూర్తి ,వార్డు సభ్యులు జనిపాషా, శోభా, గద్దల పుల్లయ్య , పాతకోట్ల రవి, యూత్ నాయకులు కమల్ రెడ్డి ,గుండు ఉపేందర్, అశోక్ రెడ్డి ,వంగూరి రమేష్, పీర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి జిల్లా యంత్రాంగం కృషి

. కోదాడ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి చేరే విధంగా జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ పవర్ పేర్కొన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం కోదాడ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన మండల సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుబుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్ళు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్దిదారుల పూర్తి వివరాలను మండల ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు అలాగే పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం పై గ్రామస్థాయి అధికారులకు వివరించారు. ప్రజల సమస్యలను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా అడిగి తెలుసు కున్నారు. అనంతరం మండల ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతీ గడపకి అందించేందుకు జిల్లా యంత్రంగం కృషి చేస్తుందన్నారు. మండల సభలో ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోసూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, ఎంపీడీవో హుస్సేన్, ఏ ఈ హౌసింగ్ జేఎస్ఎన్ మూర్తి, ఎంపిఒ రాంబాబు, ఏవో రజని గ్రామపంచాయతీ సెక్రెటరీ సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.. ఆసుపత్రుల్లో గర్భిణిలకు సాధారణ ప్రసవం జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఒ సూర్యనారాయణ, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, ఆస్పత్రి సూపరింటెండెంట్ దశరథ నాయక్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసిల్దార్ వాజిద్ అలీ, డాక్టర్లు పద్మావతి, నరసింహ, లక్ష్మణ్, మెడికల్ ఈఈ రాజశేఖర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి



నడిగూడెం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన నడిగూడెంలో గురువారం మండల సభ నిర్వహించారు. ముందుగా తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకముగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి గృహజ్యోతి, చేయూత పింఛన్లు, కళ్యాణ మహిళా శక్తి, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు ఎంతమంది లబ్దిపొందుతున్నారో వివరముగా తెలుపుతూ కొత్త పథకాలు అల్పాహారం, ఇందిరమ్మ కుటుంబ బీమా , మధ్యాహ్న భోజన కార్యక్రమము ఇంటర్మీడియట్ విద్యకు విస్తరించుట, ఇంటర్మీడియట్ స్థాయి దివ్యాంగ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యకరణ, సహజ సేంద్రియ వ్యవసాయ గురించి సంబంధిత మండల స్థాయి అధికారులు వివరించారు. ఈ వారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా తప్పని సరిగా రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటిస్తామని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, ప్రత్యేక అధికా రి సతీష్, ఎంపీడీవో మల్సూర్ నాయక్, తాసిల్దార్ సూరయ్య, ఎంఈఓ సత్యనారాయణ, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమావేశం



చిలుకూరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలో వివిధ శాఖల అధికారులు చేపట్టిన ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. మండలంలో అభివృద్ధి చర్యలు, అమలు పురోగతిపై మండల స్థాయి అధికారులు సమీక్ష నిర్వహించారు, ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ దయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తహసిల్దార్ ధ్రువ కుమార్, ఎస్ ఐ హనుమాన్ నాయక్, సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, అన్ని గ్రామాల సర్పంచులు, సెక్రెటరీ లు, తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక మరమ్మతులు నడిగూడెం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో గురువారం సర్పంచ్ గోసుల రాజేష్ ఆధ్వర్యంలో స్మశాన వాటిక మరమ్మతుల పనులు చేపట్టారు. కంప చెట్లను తొలగించి చదును చేశారు. ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కటికల పుల్లయ్య, వార్డు సభ్యులు ఉపేందర్, అర్జున్ రావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## స్మశాన వాటిక మరమ్మతులు

నడిగూడెం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

:మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో గురువారం సర్పంచ్ గోసుల రాజేష్ ఆధ్వర్యంలో స్మశాన వాటిక మరమ్మతుల పనులు చేపట్టారు. కంప చెట్లను తొలగించి చదును చేశారు. ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కటికల పుల్లయ్య, వార్డు సభ్యులు ఉపేందర్, అర్జున్ రావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# సిబ్బంది సంక్షేమమే లక్ష్యం

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 16**

సేవలో నిబద్ధతతో పాటు వ్యక్తిగత జీవితంలో స్థిరత్వం కూడా ముఖ్యమే అన్న దృక్పథంతో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం నాగార్జునసాగర్ యూనిట్ ముందడుగు వేసింది. సిబ్బంది సంక్షేమాన్ని కేంద్రబిందువుగా తీసుకుని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కొనసాగుతున్న 99 రోజుల కార్యాచరణలో ఆర్థిక అవగాహన శిబిరాన్ని గురువారం ఆదర్శవంతంగా నిర్వహించింది. టీజీఎస్పీఎఫ్ గౌరవ డైరెక్టర్ జనరల్ ఆదేశాలు, జోన్ డీఐజీ మార్గదర్శకత్వంలో జరిగిన ఈ కార్యక్రమం నాగార్జునసాగర్ టీజీ జెన్కో పవర్ హౌస్‌లో సజావుగా జరిగింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ శ్రీ టి. వెంకట గణేష్, ఫీల్డ్ ఆఫీసర్ జి. నాగమల్లేశం నిపుణులుగా పాల్గొని సిబ్బందికి సమగ్ర మార్గదర్శకత్వం అందించారు. ఎన్ఎస్ డ్యామ్, టీజీ జెన్‌కోకు చెందిన టీజీఎస్పీఎఫ్ అధికారులు, సిబ్బంది కలిపి మొత్తం 45 మంది ఈ శిబిరంలో పాల్గొని పొదుపు సంస్కృతి, సరైన పెట్టుబడుల ఎంపిక, అప్పుల నిర్వహణ,



భవిష్యత్ ఆర్థిక ప్రణాళిక వంటి కీలక అంశాలపై లోతైన అవగాహన కల్పించారు. ముఖ్యంగా, సంపాదనకు సరైన దిశలో ప్రణాళిక ఉంటేనే ఆర్థిక భద్రత సాధ్యమవుతుందనే సందేశాన్ని స్పష్టంగా తెలియజేశారు. సిబ్బంది శ్రేయస్సే బలమైన వ్యవస్థకు పునాది అన్న నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించామని అధికారులు తెలిపారు. ఈ తరహా శిబిరాలు సిబ్బందిలో ఆర్థిక క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా, వారి కుటుంబాల భవిష్యత్తుకు కూడా భరోసా కల్పిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ కమాండెంట్ డి. విజయ భాస్కర్ రావు సమర్థవంతంగా పర్యవేక్షి ంచారు

# సాగర్ జర్నలిస్టులకు త్వరలో అక్రిడిటేషన్ కార్డులు

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 16**

అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ జర్నలిస్టులకు రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి తీపి కబురు అందించారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన టియుడబ్ల్యూజే ఐజేయు ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి నల్గొండ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, కార్యదర్శి కలిమెల నాగయ్య చైర్మన్‌ను కలిసి నాగార్జునసాగర్ విలేకరుల సమస్యలను వివరించారు. సాగర్ కేంద్రంగా పనిచేస్తున్న వివిధ పత్రికల విలేకరులకు అక్రిడిటేషన్ కార్డులు హ మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. వినతిపై సానుకూలంగా స్పందించిన శ్రీనివాసరెడ్డి నాగార్జునసాగర్ విలేకరులకు అక్రిడిటేషన్ సదుపాయం కల్పించే




విషయంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉంది. రాబోయే ఎగ్జిక్యూటివ్ సమావేశాల నాటికి నూటికి నూరు శాతం అర్హులైన విలేకరులందరికి కార్డులు అందేలా కృషి చేస్తామని హామీ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు, అంతర్జాతీయ గుర్తింపు ఉన్న నాగార్జునసాగర్ వంటి ప్రాంతంలో మీడియాకు అక్రిడిటేషన్ లభించడం వల్ల స్థానిక జర్నలిస్టులకు వృత్తిపరమైన గుర్తింపు లభిస్తుంది పర్యాటక అభివృద్ధి వార్తలకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు, ప్రభుత్వం మరియు మీడియా అకాడమీ తీసుకుంటున్న ఈ నిర్ణయం పట్ల నల్గొండ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక విలేకరులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

# విగ్రహాల ఏర్పాటు పిల్లర్ ని కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

**త్రిపురారం, ఏప్రిల్ 16. ప్రభాతవార్త:.**

మండల కేంద్రంలోని బాబు సాయి పేట చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాల పున: ప్రతిష్టాపన కొరకు నిర్మించిన పిల్లర్ ను తొలగించిన వారిపై చర్య తీసుకోవాలని గురువారం బిఎల్ఎఫ్, దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం సి పి ఐ యు రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, మాల మహానాడు నాయకులు గోలి సైదులు, కామర్ల జానయ్యలు మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాలను తొలగించిన నేపథ్యంలో గత ఏడాది జిల్లా కలెక్టర్ సూచన మేరకు ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా మండల కేంద్రంలోని బాబు



సాయి పేట చౌరస్తా రహదారి పక్కన విగ్రహాల ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదించిన స్థలంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో పిల్లర్ ను ఏర్పాటు చేయగా ఈనెల 14న అగ్రవర్ణాలకు చెందిన కొందరు పిల్లర్ ను తొలగించడం గర్హ నీయమన్నారు. అగ్రకులాల అహంకారంతో అంబేద్కర్ జయంతి రోజుననే పిల్లర్ దిమ్మెను తొలగించి దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు నగిరి వెంకన్న, యాదయ్య, సిపిఎం నాయకులు కాశి, ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ నాయకులు అన్నపాక శ్రీకాంత్, ఎలక్షన్ రావు, రాము, చెన్నాలు, నర్స య్య, లక్ష్మ ణ్, గంగాధర్, అశోక్ తదితరులున్నారు

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలుఅందించాలి

**త్రిపురారం, ఏప్రిల్ 16. ప్రభాతవార్త:.**

ప్రజా ప్రభుత్వంలో ప్రజా పాలన ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించాలని మండల ప్రత్యేక అధికారి వి. లీల అన్నారు. గురువారం స్థానిక రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలు భాగంగా నిర్దేశించిన అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ మార్చి 6 నుండి జూన్ 2 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో చేపట్టవలసిన పనుల గురించి నిర్దేశించిన శాఖల ఆధ్వర్యంలో ఈనెల 2న గ్రామస్థాయిలో ప్రజా భాగస్వామ్యంతో నిర్వహించిన గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, గృహజ్యోతి రైతు భరోసా, చేయూతతదితర సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలతో పాటు ఆయా పథకాలకు అర్హులైన లబ్ధిదారుల సమాచారాన్ని సేకరించి నట్టు తెలిపారు. అదేవిధంగా మండల స్థాయిలో ఆయా శాఖల నివేదికలను సంబంధిత అధికారులు లబ్ధిదారుల వివరాల గ ణాంకాలతో నివేదించారు. గ్రామసభల మినిట్స్, మండల స్థాయి సమావేశాల మినిట్స్ ను క్రోడీకరించి జిల్లా స్థాయికి పంపించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ ప్రాధామ్యా లను గుర్తించి పారదర్శకంగాఆయా శాఖల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు అందించే సంక్షేమ పథకాల, ఇతర వివరాలను నిర్దిష్ట సమయంలో ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, తహశీ ల్దార్ గాజుల ప్రమీల, ఎంఈఓ రామావత్ రవి నాయక్, మండల వైద్యాధికారి చింతమళ్ళ వనిత, ఏవో పార్వతి చౌహన్, ఇంచార్జి ఎంపీఓ వల్లాల శివ, ఏఈలు విశాల్, సతీష్, బోడమోహన్ గాంధీ, ఏపిఎం కానూరి నాగేందర్, ఏపీవో శ్యామలతోపాటు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# రోడ్డు నిబంధనలతోనే ప్రమాదాల నివారణ



**పెద్దవూర ఏప్రిల్ 16 ప్రభాత వార్త**

రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ఎస్ఐ ప్రసాద్ అన్నారు గురువారం పోలీస్ స్టేషన్ వద్ద మండల పరిధిలో గల ఆటో డ్రైవర్స్ ని పోలీస్ స్టేషన్ వద్దకు పిలిచి వారి ఆటోలకు సంబంధించిన పత్రాలను, యూనిఫామ్ ను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో లను నెమ్మదిగా నడపాలని , పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో తీసుకొని వెళ్లకూడదని, రోడ్డు నిబంధనలను పాటించాలని ఆటో డ్రైవర్లకు అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధునితో నా ప్రయాణం నాటకం విజయవంతం చేయండి



**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 16:**

ఈనెల 24న హాలియా పబ్లిక్ స్కూల్ అంగడి బజార్ లో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే ప్రదర్శించ బడుతున్న నాటకాన్ని హాలియా చుట్టుపకల గ్రామాల ప్రజలంతా చూసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనవిజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ మువ్వా రామారావు అన్నారు. గురువారం స్థానిక హాలియా పబ్లిక్ స్కూల్లో పోస్టర్, కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధుని బోధనలు సర్వ మానవాళికి ఉపయోగపడతాయని నాటకంలో అనేక సన్నివేశాలు ఎంతగానో ఆకట్టుకుంటాయని అన్నారు. వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి, మహిళా సంఘాలు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ నాటకాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమం లో కవి రచయిత మరో గ్రంథాలయ ఉద్యమ నాయకులు కస్తూరి ప్రభాకర్, కన్వీనర్లు కందుకూరి సుదర్శన్, జన విజ్ఞాన వేదిక నాయకులు కొండల్ రెడ్డి, కవి గాయకులు కంచి శ్రీనివాస్ ప్రజాసంఘాల నాయకులు మద్దిమడుగు కిషోర్, ఎంఆర్పిఎస్ హాలియా నాయకులు గార్లపాటి ప్రసాద్, పెద్దవూర ఎమ్మార్పీఎస్ నాయకులు ఆడెపు నాగార్జున, మాల మహానాడు నాయకులు నామ లింగయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, పట్టణ మున్సి పాలిటీ కౌన్సి లర్ చెరుపల్లి ముత్యాలు, మాజీ కౌన్సి లర్ వెంకటరెడ్డి, పట్టణ సీనియర్ ప్రెస్ నాయకులు రాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, ఎంఆర్పిఎస్ నాయకులు గార్లపాటి శ్రీనివాస్ పాస్టర్ల సంఘం అధ్యక్షులు ఎలీషా, త్రిపురారం మండలం ప్రముఖులు చిత్రం నరేష్, శ్రీకాంత్, హాలియా పట్టణ ప్రముఖులు శివ, ఆర్ఎంపీ డాక్టర్ వెంకటేశ్వర్లు, నాటిక ప్రచార కమిటీ హాలియా సభ్యులు మేదరి కిరణ్ కుమార్, ఆడెపు శివకుమార్, హాలియా ప్రముఖులు యాచారం రాము, హాలియా పబ్లిక్ స్కూల్ టీచర్స్ మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైనవి

### జిల్లా సమగ్ర శిక్షా ఎఫ్ఏఓ బాలాజీ నాయక్



**మునుగోడు ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)** మండలంలోని నేరటోని గూడెం ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా సమగ్ర శిక్షా ఎఫ్ఏఓ బాలాజీ నాయక్ హాజరై స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పిస్తుందని వాటిని వినియోగించుకొని నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చాలని సమగ్ర శిక్ష ఎఫ్ఏఓ శ్రీ బాలాజీ నాయక్ గారు పిలుపునిచ్చారు. ఈ విద్యా సంవత్సరం ప్రతిభ చూపించిన విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తల్లమల్ల మల్లేశం, పలివెల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తాటి. శ్రీనివాస్, మునుగోడు పిఆర్టియు అధ్యక్షులు యూసుఫ్ పాషా, ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి, గట్టుపల్ అధ్యక్షులు ఓగోటి శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. మల్లయ్య, ఉపాధ్యాయులు ఎం. లవకుమార్, ఎమ్మార్సీ సిబ్బంది వి. దివ్య భాగ్యశ్రీ, జే. చంద్రమోళి, కాంప్లెక్స్ సిబ్బంది పి. నర్సింహా, ఏ. సతీష్, సి. హెచ్. నాగరాజు, ఎన్. మహేష్ , విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

చండూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:



అరె అరె కార్యక్రమాల్లో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా భాగంగా రోడ్డు భద్రతపై గురువారం ఎస్సై శివకుమార్ ఆటో డ్రైవర్లతో అవగాహనపై కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ , కలిగి ఉండాలని, మైనర్లకు ఆటోలు ఇవ్వకూడదని, పరిమితికి మించి ఆటోలో ఎక్కువ మందిని ఎక్కించు కోకూడదని అన్నారు, ఆటో కండిషన్ సరిగా చూసుకోవాలని, మద్యం తాగి నడపొద్దని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని తెలిపారు. వాహనాదారులు తమ ద్విచక్ర వాహనాలు నడుపునప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ఆటోడ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు.

## ఎరుకల పార్వతమ్మ మృతికి టీపీసీసీ నేత దైద రవీందర్ సంతాపం

కట్టంగూర్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త,



మండల కేంద్రానికి చెందిన దివంగత కమ్యూనిస్టు యోధుడు ఎరుకల లక్ష్మయ్య గౌడ్ సతీమణి ఎరుకల పార్వతమ్మ మృతి చెందడంతో టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఆమె మృతదేహంపై పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపార్టీ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, కట్టంగూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకు యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరుకల లక్ష్మణ్ గౌడ్, లింగయ్య, శీను, నాగరాజు, రాజశేఖర్, నరేష్ పాల్గొనగా దైద రవీందర్ ఎరుకల పార్వతమ్మ కుమారులైన ఎరుకల రాములు గౌడ్, ఎరుకల యాదగిరి, ఎరుకల శంకర్, ఎరుకల పాండు, కుమార్తెలు పెద్ది సోమమ్మ, గోపగాని రాజేశ్వరి, యామగోని సమ్మక్కలను ఓదార్చారు.

## గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### ...ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**చండూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** వేసవి కాలంలో గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట బోర్లు వేయించాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం ఎంపీడీవో




కార్యాలయంలో 99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సర్పంచులకు అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ కార్యక్రమం, సంక్షేమ పథకాలను గ్రామసభల్లో ప్రజలకు వివరించాలని తెలిపారు. సర్పంచ్ లు గ్రామ సమస్యలు పరిష్కరించి నిత్యం ప్రజాసేవలో ఉంటే గొప్ప స్థాయికి ఎదుగుతారని అన్నారు. .ఈ సమావేశంలో చండూరు ఆర్ డి ఓ శ్రీ దేవి, స్పెషల్ ఆఫీసర్ నాగమల్లేశ్వరరావు, ఎంపీడీవో యాదగిరి , తహసీల్దార్ రమాకాంత్ శర్మ, ఎంఈఓ ఊట్కూరి సుధాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## సిఐటియు నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

మర్రిగూడ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:



మర్రిగూడ మండలం ఖుదాభక్షిపల్లి గ్రామపంచాయతీలో సిఐటియు గ్రామ సమన్వయ కమిటీనీ గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య హాజరై మాట్లాడారు. కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులు సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ దేశంలో కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం ఉన్నటువంటి పేరును మార్చి వికసిత్ భారత్ రామ్ జి అని కొత్త చట్టం అమలు చేయడం సరైంది కాదని, పాత చట్టాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ చట్టం రద్దయ్యే వరకు గ్రామాల నుండి కార్మికులు ఐక్య పోరాటానికి సిద్ధమవుతున్నాతన్నారని తెలిపారు. అనంతరం సిఐటియు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సమన్వయ కమిటీ కన్వీనర్గా రమావత్ జయమ్మ, కో కన్వీనర్ గా మైలారం నరసింహును ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, ఆశా వర్కర్స్, బిల్డింగ్ వర్కర్స్ విజయలక్ష్మి, పందుల పద్మ, ఆర్ లక్ష్మి జయ లాలి మైలారం యాదమ్మ, పద్మ, లక్ష్మయ్య ,ఎల్లమ్మ ,పోచమ్మ, లాలు, బిచాల యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి భద్రత వాలంటీర్లు అందరూ అప్రమత్తంగా ఉండాలి

**తుర్కపల్లి, ఏప్రిల్ 16 ప్రభాత వార్త** తుర్కపల్లి మండల రాత్రి భద్రత వాలంటీర్లు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తక్యుద్దీన్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో మన పక్క మండలాల్లో కొన్ని దొంగతనాలు జరుగుతున్నాయని అటువంటి నేరస్తులు మన మండల పరిధిలో కూడా దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల గత సంవత్సరంలో చేసిన విధంగానే రాత్రి భద్రత వాలంటీర్లు అందరూ స్వచ్ఛంద రక్షణ బృందాలుగా ఏర్పడి అటువంటి నేరాలను నివారించడానికి అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని అన్నారు రాత్రి వేళల్లో ఆరుబయట దాబాలపై నిద్రించేటప్పుడు విలువైన ఆభరణాలు ధరించకూడదని అన్నారు. దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని శాంతిభద్రతలను కాపాడుటలోనూ మన మండలంలోని గ్రామాల భద్రత విషయంలో గ్రామ యువత ముందుకు వచ్చి గ్రూపులుగా ఏర్పడి రాత్రి వేళల్లో పహారా ఉంటూ పోలీసులకు మీ సహాయము మద్దతు అందజేయాలని కోరారు




## సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**నాంపల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** గ్రామాలలో అధికారులు సర్పంచులు సమన్వయంతో కలుపుకొని గ్రామాల అభివృద్ధి కొరకు పాటుపడాలని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం అన్నారు. ప్రజా పాలనల్లో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో అధికారుల, సర్పంచ్ల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలను ఆ ర్హులకు అందేలా అందరు కృషి చేయాలని పేర్కొన్నారు. వేసవికాలం దృష్టి లో ఉంచుకొని సర్పంచులు, అధికారులు ప్రజలకు నీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ప్రభుత్వం త్వరలో కొత్త పింఛన్లు దరఖాస్తుల స్వీకరణకు ప్రయత్నం చేస్తుందని, అందరు గ్రామాలలో లిస్టు తయారు చేసుకోవాలని, అదేవిధంగా ఇందిరమ్మ బీమా అనే పథకం కూడా ప్రవేశపెట్టనుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి దేవరాజ్, ఎంపీడీఓ రామకృష్ణ, ఎమ్మార్వో దేవసింగ్, విద్యుత్ఏఈ రామచంద్రయ్య, మిషన్ భగీరథ డి ఈ సంధ్య, మిషన్ భగీరథ ఏఈలు లింగం, వెంకటేశ్వర్లు, ఏవో శివ, ఆర్ అండ్ బి ఏ ఈ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి రైతుబంధు అందించాలి

### ... ఎమ్మెల్సీ నెళికంటి సత్యం

నాంపల్లి, ఏప్రిల్16, ప్రభాతవార్త :



రాష్ట్రంలో భూమి ఉన్న ప్రతి రైతుకు రైతుబంధును ప్రభుత్వం అందించేలా కృషి చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం నాంపల్లిలో సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోనికి రాకముందు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిందని అది అరకొరగా పూర్తి చేసిందని, వెంటనే ప్రతి రైతుకు రుణమాఫీ అందించేలా చేయాలని పేర్కొన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షలకు పైగా బ్యాంకులలో రుణాలు ఉన్న ప్రభుత్వం అందించే 2 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేస్తే మిగిలిన అమౌంట్ రైతే భరిస్తారని ఇది ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇటీవల ఒక ఎకరంకు మాత్రమే రైతుబంధు వేసిందని, అదేవిధంగా రెండునుండి ఐదు ఎకరాలలో ఉన్న రైతులకు కూడా రైతుబంధును వెంటనే జమ చేస్తే అది రైతులకు పెట్టుబడి సహాయం కింద అందుతుందని తెలిపారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే వాటిలో అవకతవకలు జరుగుతున్నాయని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని సూచించారు. రైతులు దళాలను ఆశ్ర యించకుండా కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం ఇచ్చే మద్దతుధరను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేవెల్ సర్పంచ్ జగన్, రాజు, జగన్, ఊరుపాక వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలనలో సంక్షేమం-అభివృద్ధికి ప్రాధాన్యం

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్, ప్రభాతవార్త .ఏప్రిల్ 16** ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని ఓ వేడుకల మందిరంలో గురువారం నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో 99రోజుల కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నా మన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, విద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. పేద, బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతులకు అవసరమైన సాయం, విద్యార్థు లకు నాణ్యమైన విద్య, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని, రహదారులు, తాగునీరు, విద్యుత్ సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తున్నామని వివరించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసిన విషయాన్ని



ప్రస్తావించారు. ప్రజల ప్రాణ రక్షణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నకిరేకల్‌లో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తీసుకువచ్చినట్లు చెప్పారు. అలాగే మండల కేంద్రంలో త్వరలోనే ఎమ్మార్వో, ఎంపీడీఓ, ఎంఈఓ కార్యాలయాల కోసం నూతన భవనాల నిర్మాణం చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చెవుగోని రజితశ్రీనివాస్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఎంఈఓ నాగయ్య ఇన్చార్జి ఎమ్మార్వో యశ్వంత్ రాజ్ సిడిపిఓ అంజుమ్ మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్ శ్యామల శ్రీనివాస్ పన్నాల రాఘవరెడ్డి , సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## ఉపాధి హామీ చట్టానికి రూ.2.5 లక్షల కోట్లు కేటాయించాలి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 16**



మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి రూ.2.5 లక్షల కోట్లు కేటాయించి సమర్థవంతంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నార్కెట్‌పల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెం, చెరువుగట్టు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఆయన, కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి సంక్షోభం ఏర్పడుతోందని విమర్శించారు. అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ పనులు అమలు చేయాలని, కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 21 నుంచి 25 వరకు మండల కార్యాలయాల వద్ద నిరసనలు, మే 15న కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు పెద్దలు, మండల కార్యదర్శి దండు నాగరాజు, కెవిపిఎస్ జిల్లా నాయకులు దండు రవి, మండల నాయకులు శ్రీను, ఉపాధి కార్మికుల సంఘం ఎల్లారెడ్డిగూడెం గ్రామ అధ్యక్షులు చిక్కుల భగవంతు,కార్యదర్శి నల్లా సరిత,చెరువు గట్టు గ్రామ సంఘం అధ్యక్షులు కొండ శారద,కార్యదర్శి రాగిపాని కవిత,సంఘం నాయకులు ఆదే అండాలు,వల్లూరి పావని,మందుల కృష్ణయ్య, గంట అండాలు,కడగంచి మంజుల , గాదె ఎల్లమ్మ, నల్ల సరిత, వద్దేపల్లి నిర్మల, చిక్కుల సంధ్య,సూరా అనూష,దండు కవిత, బిరుదొడ్డి రాజమల్లు, ఇంద్రకంటి లింగయ్య, కల్లూరు అలివేలు , ఏనుగుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

---

## అగ్రికల్చర్ డిప్లమా కాలేజీని ఏర్పాటు చేయాలి

**డిండి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త,**

డిండి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆధీనంలో ఉండబడిన వ్యవసా య విత్తనోత్పత్తి కేంద్రంలో అగ్రికల్చర్ డిప్లమా కాలేజీకి సరిపడా భూమి ఉన్నందున అగ్రికల్చర్ డిప్లమా కాలేజీ ని ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ప్రయోగాత్మకంగా అనుకూలంగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి తెలిపారు. గురువారం రోజున ఇంటింటికి సిపిఐ అనే నినాదంతో తవక్లాపూర్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి పాల్గొని ప్రజలను అడిగి తెలుసుకుంటూ సిపిఐ పార్టీ బలోపేతానికి విరాళాలు అడుగుతూ ప్రజల సలహాలు సూచనలు తీసుకుంటూ డిండి మండల కేంద్రంలో అగ్రికల్చర్ డిప్లమా కాలేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో డిండి ప్రాజెక్టు ఉన్నందున నీళ్లు నిల్వ ఉండడంతో ఇక్కడ అనుకూలమైన స్థలం కళాశాలలో ప్రయోగాలు చేయడం కోసం అనుకూలమైన భూమి కూడా ఉండడం వలన ప్రభుత్వం ఆలోచన చేసి అగ్రికల్చర్ డిప్లమా కాలేజీ ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ



పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో నక్కల గండి సొరంగ మార్గం పూర్తి అయితే లిఫ్ట్ ద్వారా డిండి ప్రాజెక్టు నిత్యం నీటితో నిండుకుండ లాగా ఉంటదని, కాబట్టి భవిష్యత్తునీ దృష్టిలో పెట్టుకొని దేవరకొండ నియోజక వర్గ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆలోచన చేసి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి అగ్రికల్చర్ డిప్లమా కాలేజ్ ని ఏర్పాటు చేపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కిట్లు పంపిణీ

**డిండి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త,**

డిండి మండల కేంద్రంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏ.టీ.కృష్ణ. బీజేపీ మండల అధ్యక్షులు సింకారు సైదా మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అనేది చేతివృత్తుల వారికి, కళాకారులకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక గొప్ప పథకమని తెలిపారు. ఈ పథకం కింద వడ్రంగి, కమ్మరి, స్వర్ణకారుడు (బంగారు పనివారు), కుమ్మరి, శిల్పి, చర్మకారుడు, మేస్త్రీ, బుట్టలు/చాటలు అల్లేవారు, బొమ్మలు చేసేవారు, క్షౌరకుడు (మంగలి), పూల మాలలు కట్టేవారు, చాకలి, దర్జీ (టైలర్), చేపల వలలు తయారుచేసేవారు వంటి 18 రకాల సంప్రదాయ వృత్తుల వారు అర్హులు అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చిరు వ్యాపారుల కోసం ప్రవేశపెట్టిన ఒక గొప్ప పథకం అని ఇట్టి పథకాన్ని వినియోగించుకొని అందరూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి అప్లై చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏటి రాధిక, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు వావిళ్ళ అంజి యాదవ్, నల్లగంతుల వెంకటయ్య, పున్న దినేష్, మాదముని అమృత్, సాయి గౌడ్, గాయాల రాఘవేంద్ర, ఎదురు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.






## పదవ తరగతి సీబీఎస్ఈ ఫలితాలలో సెయింట్ మేరీ స్కూల్ విజయకేతనం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 16**

సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాలలో సెయింట్ మేరీస్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి విజయకేతనం ఎగురవేశారు. బుధవారం విడుదల చేసిన ఫలితాలలో పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యధిక మార్పులు సంపాదించి అందరి మన్ననలు పొందారు. పాఠశాలకు చెందిన విద్యార్థులలో మొదటి స్థానంలో అంద్ అక్షిత్ 480/500,రెండవ స్థానంలో ఎస్ సాహితీ 472/500, మూడవ స్థానంలో మేఘన 469/500, నాలుగవ స్థానంలో జి.భావన 447/500, ఐదవ స్థానంలో కె.రిషిత445/500, ఆరవ స్థానంలో ఎం మన్విత్ కుమార్ 430/500 ప్రతిభను చాటుకోవడం జరిగింది. విద్యార్థుల కృషి ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ బాల అభినందనలు తెలిపారు.

## రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం

**డిండి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త,**



రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం లో భాగంగా గురువారం రోజున నో హెల్మెట్ నో ఎంట్రీ కార్యక్రమం మండల పరిధిలోని శాంతిగూడెం గ్రామంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి గ్రామస్తులకు 100 హెల్మెట్లు ఎస్సై సి.హెచ్. బాలకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోవడం కుటుంబానికి ఎంతో తీరనిలోటని, ప్రతి ఒక్కరు ఇంట్లో నుంచి వెళ్లేటప్పుడు భార్య బిడ్డలని ఒకసారి తలుచు కొని వెళితే తప్పకుండా హెల్మెట్ ధరించి వెళ్తామని ప్రాణాలను కాపాడు కోవచ్చని తెలిపారు. ఎస్సై సిహెచ్ బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులకు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగించడం ట్రాఫిక్ సిగ్నల్స్ గౌరవించడం, స్కూల్ కు వెళ్లే సమయంలో ఇరు ప్రక్కల చూసుకొని జాగ్రత్తగా దాటడం ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ పెట్టుకోవడం, స్కూల్ బస్సులో ఎక్కడం, దిగడం సమయంలో పాటించా ల్సిన భద్రతా నియమాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సర్పంచ్ కుంభం ఆర్థిక సాయం



**కట్టంగూర్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త,** మండలంలోని పందెనపల్లి గ్రామానికి చెందిన గద్దపాటి పార్వతమ్మ ఇటీవల మృతి చెందగా గురువారం జరిగిన దశదిన కర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి పందెనపల్లి సర్పంచి కుంభం అనిల్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తెలంగాణ శాసనసభ విప్, నకిరేకల్ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం ఆదేశాల మేరకు ఆ కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గద్దపాటి వీరేందర్, గద్దపాటి చంద్ర శేఖర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## : జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల ద్వారా ఉత్తమ ఫలితాల సాధనకు ప్రిన్సిపల్స్ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ ఆదేశించారు. గురువారం ఆయన ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల పై విశ్లేషణ తో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేపట్టిన పనుల పురోగతి పై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో కొన్ని ప్రభుత్వ కళాశాలల్లో ఫలితాలు బాగున్నాయని, మరికొన్ని కళాశాలల్లో తక్కువగా ఉన్నాయని ,అలా కాకుండా జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మంచి ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని, అందులో భాగంగానే వచ్చేవిద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయనున్న దృష్ట్యా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వచ్చే విద్యా సంవత్సానికి ఎక్కువ మొత్తంలో ప్రవేశాలు జరిగేలా చూడాలన్నారు. ఈ సంవత్సరం ఫలితాలు తక్కువగా వచ్చిన కళాశాలల్లో ప్రత్యేకించి ఫెయిల్ అయిన విద్యార్థులపై విశ్లేషణ నిర్వహించి ఈనెల 17 నుండే రెమిడీయల్ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. సబ్జెక్టులు తప్పిపోయిన విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరయ్యేందుకు తక్షణమే ఫీజు చెల్లించేలా తల్లి దండ్రులకు సమాచారం అందించాలని, ఈ విషయమై ఈ నెల 17న విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. జిల్లాలో పదవ తరగతి తో ఏ విద్యార్థి ఆగిపోకుండా ఇంటర్లో ప్రవేశం పొందేలా అందరూ పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎక్కడైనా విద్యార్థులు ఫెయిల్ అయినచోట అందుకు గల కారణాలను విశ్లేషించాలని, వారు తిరిగి సప్లమెంటరీ ద్వారా పాస్ అయ్యేందుకు అవసరమైన మెటీరియల్ అందించాలని, పరీక్షల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఇందుకు షెడ్యూల్ ను రూపొందించాలని, ఏ సబ్జెక్టుల్లో ఎక్కువమంది ఫెయిలయ్యారో గుర్తించి సబ్జెక్టుల వారిగా సంబంధిత లెక్చరర్స్ తో తరగతులు నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. ప్రిన్సిపల్స్ తో పాటు, లెక్చరర్ లందరూ ఇంటర్మీడియట్ పరీక్షలను సీరియస్ గా తీసుకోవాలని, బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, అన్ని కళాశాలల్లో రెమిడీయల్ తరగతులు నిర్వహించాలని, తరగతుల వారిగా , సబ్జెక్టు వారి గా విశ్లేషణ చేయాలని, తప్పనిసరిగా పాస్ అవుతామనే భరోసాను విద్యార్థులలో కల్పించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎఫ్ ఆర్ ఎస్ ను ఆక్టివేట్ చేయాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చేరే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని, పదవ తరగతి చదివిన విద్యార్థులు, తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని, ప్రత్యేకించి కళాశాల వారిగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ఆయా కళాశాలల్లో చేపట్టిన పనులు, వాటి నిర్వహణ, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, ఫర్నిచర్ తదితర పనులపై ఆయన కళాశాల వారీగా సమీక్ష నిర్వహించారు. పనులు పూర్తయిన చోట యుటిలైజేషన్ సర్టిఫికెట్లను తక్షణమే ఇవ్వాలని, తాగునీరు ,శానిటేషన్, ఫర్నిచర్ తదితర పనులన్నీ 15 రోజుల్లో పూర్తి అయ్యేలా చూడాలని, మధ్యాహ్న భోజనం వండేందుకు ముందే కిచెన్ చూసుకోవాలని ఆదేశించారు. కాగా ఈ సంవత్సరం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో నల్గొండ జిల్లా ఇంటర్ మొదటి సంవత్సరం 62.81 శాతం సాధించి రాష్ట్రంలో 14వ స్థానంలో నిలువగా, రెండవ సంవత్సరం ఫలితాలలో 73.69 శాతాన్ని సాధించి 12వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా నల్గొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో 1000 మార్కులకు గాను, 974 మార్కులు సాధించిన ఎన్. రిషితను ,అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో 500 మార్కులకు గాను 481 మార్కులు సాధించిన ఎస్. చందనను, 438 మార్కులు సాధించిన తుబా ఫర్వీన్ లను జిల్లా కలెక్టర్ శాలువా, పూల బొకేతో సన్మానించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ఉన్నారు.

# మున్సిపల్ పట్టణ స్థాయి సభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ, ఏప్రిల్ 16,ప్రభాత వార్త :**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ స్థాయి సభ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కౌన్సిలర్ లతో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశుద్ధం, తాగునీటి సరఫరా, రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ సభలో రూపొందించారు. పట్టణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులకు వార్డులలో నిధులు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయిందని, ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోందని మేం పాలకులం కాదు సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నామన్నారు .ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటు ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు ప్రగతిప్రణాళిక తేవాలన్నది మా సంకల్పమని ఆ ఉద్దేశంతోనే ప్రజాపాలన పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం. మార్చి 6 నుండి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగాలని ఊరు వాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలని సూచించారు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలని తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ఆర్థికంగానే కాక, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నది మన సంకల్పమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్లు ధరించండి..... సురక్షితంగా ప్రయాణించండి

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్,**
**కొండమల్లేపల్లి సీఐ నవీన్ కుమార్,**
**ఎస్సై డి నరసింహులు నరసింహులు**



**పెద్ద అడిశర్లపల్లి, 16 ఏప్రిల్ ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్లను ధరించి సురక్షితంగా ప్రయాణించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు, గురువారం నాడు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న"అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత ప్రత్యేక కార్యక్రమం మూడవ రోజు భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాల గుడిపల్లి మండలం సింగరాజు పల్లి గ్రామపంచాయతీలో గుడిపల్లి ఎస్సై డి. నరసింహులు ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంతోపాటు హెల్మెట్ లను ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్ చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను విధిగా ధరించి ప్రాణాలను సురక్షితంగా కాపాడుకోవాలని అన్నారు, సింగరాజుపల్లి సర్పంచ్ సురబోయిన శీను ముదిరాజ్ గ్రామ పంచాయతీలో హెల్మెట్ లేకుండా ఎవరు కూడా ప్రయాణించకూడదని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగినది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, మాజీ ఎంపీపీలు వంగాల ప్రతాపరెడ్డి, తేరా సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్మటి సతీష్ రెడ్డి, సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి, ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ నవీన్ కుమార్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఉపన్యాస పోటీలో చరణ్ శ్రీ రాష్ట్ర మొదటి బహుమతి

**నల్గొండ టౌన్ ఏప్రిల్ 16, ప్రభాత వార్త:**



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ల జయంతులు సందర్భంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ వసతి గృహాలలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఉపన్యాస పోటీలలో చరణ్ శ్రీ మొదటి బహుమతి దక్కించుకున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల ప్రభావం మారిన బడుగు వర్గాల బతుకు చిత్రం అనే అంశంపై, నల్లగొండ జిల్లా లోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలికల కళాశాల వసతి గృహానికి చెందిన చరణ్ శ్రీ, రాష్ట్ర వ్యాప్తంగా మొదటి బహుమతి పొందింది. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతులు మీదుగా రూ. 5000/ వేల రూపాయలు మొదటి బహుమతి అందుకున్నారు. గురువారం జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ చరణ్ శ్రీ కి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమములో బి. శశికళ, డిప్యూటీ డైరెక్టర్, ఎల్. సుమలత, వసతి గృహ సంక్షేమాధికారి పాలుగొన్నారు.

# టి యు ఎఫ్ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయండి

## రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసరి వెంకన్న



**నల్గొండ టౌన్ ఏప్రిల్ 16, ప్రభాత వార్త:** ఈనెల 18 న హైదరాబాదులో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాన్ని వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసరి వెంకన్న పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లా అధ్యక్షుడు కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుల అజెండాతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 6 గ్యారెంటీలలో భాగంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ అప్పల మధు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు దుబ్బ కొండమ్మ, జిల్లా కమిటీ సభ్యులు వల్కి వెంకటేశం, నిరుద్యోగ జేపీసి నాయకులు వల్కి క్రాంతి కుమార్, టియూఎఫ్ నార్కట్పల్లి మండల అధ్యక్షుడు కత్తుల దాస్, సీనియర్ ఉద్యమ నాయకులు వట్టికోటి బిక్షం, ధనమూర్తి, క్రిష్ణ వేణి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల ద్వారానే మెరుగైన విద్య లభిస్తుంది

**రామన్నపేట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల ద్వారానే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చల్లా భవాని, గ్రామ సర్పంచ్ గట్టు నరసింహులు సూచించారు. గురువారం మండలంలోని దుబ్బాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బృందంతో కలిసి గ్రామంలో బడిబాట నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు వారు వివరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తద్వారా ప్రభుత్వం విద్యార్థులకు అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా



పాఠశాల యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలతో పాటు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. వీరి వెంట ఉప సర్పంచ్ గుండాల రమేష్, మాజీ సర్పంచ్ గట్టు యాదయ్య, ఉపాధ్యాయులు అరుణకుమారి, వెంకటేశం, స్వామి, నజీర్, నాగమణి, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## దాత ఔదార్యం.. విద్యార్థులకు సౌకర్యం

**విద్య అభివృద్ధికి గూడూరు సహజానంద రెడ్డి చేయూప్రభుత్వ పాఠశాలకు మూడు తరగతి గదుల నిర్మాణం**

**బీబీనగర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**

ఎంతోమంది సంపన్నులు వారికి ఉన్నదాంట్లో కొంత దానం చేయాలని గుణంతో ముందుకెళ్తున్నారు. తాను జన్మించిన గ్రామంలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థుల కు కొంత సాయం అందించి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు మూడు తరగతి గదులను నిర్మించి ఇచ్చిన విద్యాప్రదాతగా నిలిచారు గూడూరు గ్రామానికి చెందిన గూడూరు సహజానంద రెడ్డి. తన తల్లిదండ్రులుగూడూరు జగన్మోహన్ రెడ్డి భారతమ్మల జ్ఞాపకార్థం గూడూరు ప్రాథమిక పాఠశాలకు మూడు తరగతి గదులను కట్టించి గురువారం



గూడూరు సహజానంద రెడ్డి( శంకర్ రెడ్డి) ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు భాష బోయిన బాల ప్రసాద్, దంతూరి రాణి, కసగాని అరుణ,అంకర్ల శ్రీనివాస్, తలుపు నూరి అశ్విని బాలరాజ్ గౌడ్, బింగి లావణ్య రమేష్, మాజీ ఉపసర్పంచ్ బోయపల్లి నరసింహ్మా రెడ్డి,పరమేష్ గౌడ్, గూడూరు సంజీవరెడ్డి, శివ కోటి మాధవాచారి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## త్రిఫ్ట్ ఫండ్ నిలిచిపోవడంతో నేతన్నల్లో ఆగ్రహం

**రెండు నెలలకే పరిమితమైన పథకం 11 నెలలుగా ఎదురుచూపులు**

**యాదాద్రి జిల్లాలో పేరుకుపోయిన 23.87 కోట్ల బకాయిలు**

**10790 మంది లబ్ధిదారుల ఖాతాలో జమ కావాల్సిన బకాయి నిధులు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

చేనేత కార్మికుల ఆర్థిక భద్రతకు కీలకంగా నిలిచిన చేనేత చేయూత పొదుపు పథకం (త్రిఫ్ట్ ఫండ్ పథకం) యాదాద్రి జిల్లాలో అమలులో తీవ్ర నిరక్ష ్యం బయటపడింది. ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ పథకం కేవలం రెండు నెలలకే పరిమితమవడంతో నేతన్నల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. గత 11 నెలలుగా ప్రభుత్వ వాటా జమ కాకపోవడంతో కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 10,790 మంది లబ్ధిదారులకు అందాల్సిన నిధులు సుమారు రూ.23.87 కోట్ల మేర పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. పథకం నిలిచిపోవడం వల్ల వేలాది కుటుంబాల ఆర్థిక ప్రణాళికలు దెబ్బతింటున్నాయి.త్రిఫ్ట్ ఫండ్ పథకం ప్రకారం చేనేత కార్మికుడు తన ఆదాయంలో 8 శాతం (సుమారు రూ.1200)ను ప్రతి నెల జమ చేస్తే, ప్రభుత్వం 16 శాతం (రూ.2400)ను అదనంగా జమ చేయాల్సి ఉంటుంది. అనుబంధ కార్మికులు రూ.800 జమ చేస్తే, ప్రభుత్వం రూ.1600 చెల్లించాల్సి ఉంటుంది. రెండు సంవత్సరాల కాలపరిమితి గల ఈ పథకం ద్వారా కార్మికులకు గణనీయమైన పొదుపు ఏర్పడేలా రూపొందించారు.అయితే ప్రస్తుతం ఈ పథకం అమలు పూర్తిగా నిలిచిపోయినట్టే పరిస్థితి నెలకొంది. జిల్లాలో కొంతమంది కార్మికులకు మార్చి, ఏప్రిల్ నెలల్లో మాత్రమే ప్రభుత్వ వాటా జమ కాగా, మరికొందరికి మే వరకు మాత్రమే అందింది. ఆ తర్వాత నెలలుగా ఎలాంటి జమలు లేకపోవడంతో కార్మికులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.ప్రభుత్వం ప్రతి నెలా తన వాటా జమ చేస్తుందనే నమ్మకంతోనే కార్మికులు తమ వంతు డిపాజిట్లు కొనసాగించారని, ఇప్పుడు ఆ నమ్మకం దెబ్బతిందని నేతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే పథకంపై విశ్వాసం కోల్పోయి, కార్మికులు పొదుపులను కూడా నిలిపివేసే ప్రమాదం ఉందని చేనేత సంఘాలు హెచ్చరిస్తున్నాయి.పథకం సక్రమంగా అమలైతే కార్మికులకు ఆర్థిక భద్రత కలిగి అప్పుల బారిన పడకుండా ఉండే అవకాశం ఉందని, కానీ ప్రస్తుత పరిస్థితుల్లో వారు మళ్లీ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడుతున్నారని సంఘాల ప్రతినిధులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న రూ.23.87 కోట్లను వెంటనే విడుదల చేయాలని, ప్రతి నెలా క్రమం తప్పకుండా నిధులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని నేతన్నలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నారు. జిల్లా అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో 48 చేనేత సహకార సంఘాల ఆధ్వర్యంలో సుమారుగా 13503 మంది సభ్యులు ఉపాధి పొందుతున్నారు

### నిధులు విడుదల కాగానే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తాం

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 10790 మంది చేనేత కార్మికులకు చేనేత పొదుపు పథకం కింద ప్రతి నెల 2.17 కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి విడుదల కావాల్సి ఉందని చేనేత, జౌళి శాఖ జిల్లాఅధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. గత సంవత్సరం ఏప్రిల్, మే నెలల కు సంబంధించిన డబ్బులు సుమారుగా 4.34 కోట్ల నిధులు విడుదల అయితే సంబంధిత నిధులను లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. 11 నెలలకు సంబంధించిన నిధులు ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉందని, అవి విడుదల కాగానే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

**అడ్డగూడూరు, ఏప్రిల్ 16 (ప్రభాత వార్త):**

మండలంలోని మానాయికుంట గ్రామంలో పీఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ దేశబోయిన నాగయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..రైతులు పండించిన ధాన్యాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కొనుగోలు చేయాలన్నారు. రైతులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామ స్థాయిలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల వారికి సమయం, ఖర్చు ఆదా అవుతుందని అన్నారు.రైతులు ధాన్యాన్ని శుభ్రంగా ఎండబెట్టి, తేమ శాతం నియమాల ప్రకారం తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో ఎటువంటి అవినీతి, అక్రమాలు జరగకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరారు. లక్షీ ్మదేవికాల్వ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఆ గ్రామ సర్పంచ్ వల్లంబట్ల రమాదేవి పూర్ణచంద్రరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కడారి లింగమల్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, నాయకులు కడారి శ్రీనివాస్, మెడబోయిన శ్రీను, కడారి శ్రీశైలం, ఉప్పుల శాంతికుమార్, కడారి నాగరాజు, వార్డు సభ్యులు, గట్టుసింగారం సర్పంచ్ ఉపేంద్ర, పీఏసిఎస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.






## సిబిఎస్ఈ లో ఉత్తమ ఫలితాలు బీర్ల ఓపెన్ మైండ్ స్కూల్

**బీబీనగర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**



సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని గూడూరు గ్రామ పరిధిలో గల బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్ నేషనల్ స్కుల్ చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. పాఠశాలకు చెందిన సేజల్ రుద్ర ప్రకాష్ 500/490 మార్కులకు సాధించినట్లు ప్రిన్సిపాల్ మిత్రవింద తెలిపారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థిని, పాఠశాల ఉపాధ్యాయులను చైర్మన్ తూడి సుఖేందర్ రెడ్డి, ఎండి తూడి సాయి ధీరజ్ రెడ్డి,మాజి డైరక్టర్ సుబ్రమణ్యం, డైరెక్టర్ బండి సోమిరెడ్డి, ప్రిన్సిపాల్ మిత్రవింద, కోడైరెక్టర్ ఎమ్మెస్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్యామల లు అభినందించారు.

## వైద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

**బీబీనగర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**



జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు కోరారు. మే 2 నుండి 10వ తేదీ వరకు బొమ్మలరామారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శిక్షణ తరగతుల కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యయనం పోరాటం నినాదంతో శాస్త్రీయ విద్యా విధానంపై విద్యారంగ సమస్యలపై పోరాటం నిర్వహిస్తున్నమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వాలు అనుసరించిన విద్యా విధానాలతో విద్యా రంగం రోజురోజుకు దిగజారుతుందని అన్నారు. ప్రభుత్వం విద్యారంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి లోకదాసు పవన్ మండల నాయకులు నరసింహ్మా, లోకేష్, కళ్యాణ్, సాయి విగ్నేష్ చందు, యోగేష్ తదితరులు ఉన్నారు.

## చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ డే అంశంపై విద్యార్థులతో అవగాహన కార్యక్రమం

**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో సరస్వతి విద్యాలయం బ్రిలియంట్ పాఠశాలల విద్యార్థు లు టీచర్ల చే పోలీస్ సూపరిండెంట్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం నాడు ఎస్సై, ఎన్ లక్షీ ్మనారాయణ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికల భాగంగా మూడో రోజు ఎస్ఐ ఎన్ లక్షీ ్మనారాయణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలు మైనర్ డ్రైవింగ్ ప్రమాదాలు జీబ్రా క్రాసింగ్ వినియోగం గురించి అవగాహన ఆయన కల్పించారు .అనంతరం పాఠశాల బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. అదనంగా రోడ్ సేఫ్టీ పై అవగాహన పెంచేందుకు విమన్ చైన్ నిర్వహించి రహదారి భద్రత నియమాలను విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంజాల నరసయ్య గౌడ్, ప్రతి కంఠం పావని, పోలీస్ సిబ్బంది తదితరులు

# అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### కౌన్సిలర్ మలగం రమేష్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

గర్భిణీలు బాలింతలు ఆరుఏండ్ల లోపు చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న పౌష్టిక ఆహారంతో పాటు ప్రీ స్కూల్ విద్య సద్వినియోగం చేసుకోవాలని 44వ వార్డు కౌన్సిలర్ మలగం రమేష్ కోరారు. గురువారం సీతారాంపురం అంగన్వాడీలో ఏర్పాటు చేసిన పోషణ పక్వాడలో భాగంగా ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీల్లో అందించే చిరుధాన్యాలు, మిల్లెట్స్, పాలపదార్థలు తీసుకోవడం ద్వారా పోషకవిలువలు పెంపొందించు



కోవాలన్నారు. పిల్లల మానసిక శారీరక ఎదుగుదలకు అవసరం ఆయిన టీకాలతో పాటు ఆటపాటల నడుమ సృజనాత్మకతతో కూడిన కార్నర్స్ ఉపయోగిస్తూ పిల్లలకు జరిపే బోధనలు వారి మానసిక ఎదుగుదలకు ఉపకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ చిలిపి రెడ్డి పద్మ, అంగన్వా టీచర్లు రమాదేవి, మీనాక్షి , విజయ, మేరాజ్ సుల్తానా, షాహిన్, మల్లీశ్వరి ఏఎన్ఎం శోభారాణి తదితరులు పాల్గొన్నారు.




# కొనసాగుతున్న పెరుగన్నం పంపిణీ



**మిర్యాలగూడ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

వేసవి ఎండల నుంచి పాదాచారులు వాహన దారులకు ఉపశమనం కల్పించేదుకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో బీ ఎల్ ఆర్ బ్రదర్స్ నిర్వహిస్తున్న పెరుగన్నం పంపిణి మూడో రోజూ కొనసాగింది. ప్రతిరోజు మధ్యాహ్నం 3 వేల మందికి ఉచితంగా చేస్తున్న పెరుగన్నం పంపిణీని గురువారం 3వ వార్డ్ కాంగ్రెస్ ఇంచార్జి బంటు లక్ష్మీ ్మ నారాయణ, 20 వ వార్డ్ కాంగ్రెస్ ఇంచార్జ్ దేశిడి శేఖర్ రెడ్డి లు ప్రారంభించారు. ఎండ తీవ్రత నుంచి సత్వరశక్తి కోసం ప్రజలు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లవకుమార్,అజయ్, రాజశేఖర్,రమేష్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అంగన్ వాడి సేవల్లో సమాజ భాగస్వామ్యం అవసరం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 16. ప్రభాతవార్త:.**

సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్ ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్ వాడి కేంద్రాల్లో అందిస్తున్న సేవలకు సమాజ భాగస్వామ్యం అవసరమని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ రేఖల మమత అన్నారు. ఈ నెల నాలుగు నుండి 23 వరకు ప్రాజెక్టు పరిధిలో నిర్వహిస్తున్న పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, సర్పంచులు,పంచాయితీ కార్యదర్శులతో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ తల్లి,బిడ్డ పోషణ మెదడు అభివృద్ధికి ప్రారంభ ఉద్దీపన, ప్రారంభ సంవత్సరాలలో ఆట ఆధారిత విద్య, స్క్రీన్ సమయాన్ని తగ్గించడంలో తల్లిదండ్రులు సమాజ పాత్ర, అంగన్ వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కోసం సిఎస్ఆర్ మద్దతు కోరడం జరుగుతుందన్నారు. అదేవిధంగా టి హెచ్ ఆర్ గ్రోత్ మానిటరింగ్,



కౌన్సిలింగ్ అంగన్ వా డి కేంద్రాల ద్వారా లభిస్తున్నందున వాటి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 0 నుండి 6 సంవత్సరాల చిన్న పిల్లల ఆరోగ్యం, చిరుధాన్యాలు, చిరుధాన్యాల వంటకాల పోషక ఆహార పదార్థాల ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జూలకంటి వెంకట్ రెడ్డి, ఎంపీడీవో ఎం. శేషగిరి శర్మ, తహశీ ల్దార్ పి.శ్రీనివాస్, ఎంపీ ఓ మాతంగి రమేష్, ఎంఈఓ ధర్మనాయక్, గ్రామీణ ఎస్ ఐ లక్ష ్మయ్య, సూపరింటెంట్ లీ. కర్ణాకర్ రావు, సూపర్వైజర్లు ఆర్. వాణి, రాధిక, హేమాదేవి, నిహారిక, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలనను ప్రజలకు చేరువ చేయాలి

**మిర్యాలగూడ,ఏప్రిల్ 16. ప్రభాతవార్త:.**

ప్రభుత్వ ప్రాధామ్యా లను గుర్తించి ప్రజా పాలన ద్వారా అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని మండల ప్రత్యేక అధికారి జూలకంటి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 6 నుండి జూన్ 2 వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన వివిధ శాఖల లక్ష్యాలతో పాటు ప్రగతిని, లబ్ధిదారుల జాబితాతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, రైతు భరోసా, మహాలక్ష్మి ్మ, పౌరసరఫరాల శాఖ,చేయూత తదితర పథకాలకు అర్హులైన వారందరి వివరాలను శాఖల వారీగా గణాంకాలతో ఎంపీడీవో శేషగిరి శర్మ సమావేశంలో నివేదించారు. ఈనెల రెండున మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహించిన గ్రామసభల మినిట్స్,మండల స్థాయి సమావేశ మినిట్స్ ను క్రోడీకరించి జిల్లా స్థాయికి పంపించనున్నట్లు తెలిపారు. ఆయా పథకాలకు అర్హులైన లబ్ధిదారుల వివరాలను సేకరించాలన్నారు. వైద్యా రోగ్య, గృహనిర్మాణ, విద్యుత్ శాఖ, పౌరసరఫరాల, వ్యవసాయ, రవాణా, పోలీస్, విద్య, పేదరిక నిర్మూలన శాఖల అధికారులు తమకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. పారిశుధ్యము, సింగిల్ ప్లాస్టిక్ వినియోగం, నిర్మూలన, ప్రభుత్వ



కార్యాలయంలో పరిశుభ్రత, ఫైళ్ల క్లియరెన్స్ పై మండల పంచాయతీ అధికారి మాతంగి రమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీ ల్దార్ పి. శ్రీనివాసు, మండల వైద్యాధికారి మోయిన్, సిడిపిఓ రేఖల మమత, మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష ్మయ్య, ఎంఈఓ ధర్మనాయక్, ఏపీఎం గుంటి దిలీప్ కుమార్, నిజాముద్దీన్, ఈసీ కళావతి, ఏఈలు వరలక్ష్మి ్మ, భవాని, మానస, ఏవో బు షం భ్రమణి, విద్యుత్ ఏఈ అమర్ సింగ్ నాయక్, సర్పంచులు బెడుదూరి వెంకటరెడ్డి,సారెడ్డి అరుణ శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర రావు, జంగిలి రమణమ్మ ఎల్లయ్య యాదవ్, కొండ అరుణ, బొగ్గారపు కృష్ణయ్య, ఇంద్రపల్లి కుమారి, వల్లపుదాసు సుజాత సురేష్, ఎలకాని రమణ, చిలకల మురళి యాదవ్, కార్యాలయ సూపర్డెంట్ కర్ణాకర్ రావు, సిబ్బంది ఫెరోజ్, నారాయణ దాస్ మణికంఠ తదితరులున్నారు

# సీబీఎస్ఈ ఫలితాల్లో అదివెంల విద్యార్థిని శాన్వి రెడ్డి స్టేట్ సెకండ్ ర్యాంక్

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 16 (ప్రభాత వార్త):**



సీబీఎస్ఈ పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అదివెంల గ్రామానికి చెందిన బీరవోలు శాన్వి రెడ్డి విశేష ప్రతిభ కనబరిచింది. డీసీసీబీ మాజీ చైర్మన్ బీరవోలు సోమిరెడ్డి మనుమరాలు, బీరవోలు విక్రమ్ రెడ్డి కుమార్తె అయిన ఆమె రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించి ంది.హై దరాబాద్ ఖాజాగూడలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో చదువుతున్న శాన్వి రెడ్డి సీబీఎస్ఈ ఫలితాల్లో 99 శాతం మార్కులు సాధించి ఈ ఘనతను అందుకుంది. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు

# సూర్యాపేట ప్రెస్ క్లబ్‌లో ఏకపక్ష రాజ్యం

**సూర్యాపేట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**

సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కమిటీ ఏర్పాటును పూర్తిగా ఏకపక్షంగా నిర్వహించి, కొందరి మధ్యే పదవుల పంపకం జరిపారని సీనియర్ జర్నలిస్టులు,టి.డబ్ల్యూ. జె. ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాల్వాయి జానయ్య, ఆరోపించారు. ప్రెస్ క్లబ్ అనే సామూహిక వేదికను కొందరి వ్యక్తిగత స్వార్థాలకు వేదికగా మార్చుతున్నారని మండిపడింది.సీనియర్ జర్నలిస్టులకు కనీస సమాచారం ఇవ్వకుండా, గోప్యంగా అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారులను ఖరారు చేసి, తర్వాత నాటకీయంగా సమావేశం నిర్వహించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించినట్లేనని పేర్కొన్నారు. ఖి పిల్లి కళ్లమూసుకుని పాలు తాగినట్టుగాఖి వ్యవహరిస్తూ, అందరి అభిప్రాయం తీసుకున్నట్లు చెప్పడం జర్నలిస్టులను అవమానించే చర్య అని తీవ్రంగా విమర్శించారు.పాత సభ్యులే మళ్లీ కొనసాగించడం ఖిపాత సీసాలో కొత్త సారాయిఖి అన్న దానికంటే మించి లేదని, అసలు మార్పు అనే మాటకే అర్థం లేకుండా పోయిందన్నారు. సోషల్ మీడియా ఫార్వర్డ్‌లతో సమావేశాలు నిర్వహించడం, వచ్చిన వారితోనే కమిటీని సమర్థించుకోవడం పారదర్శకతపై పెద్ద సందేహాలను రేకెత్తిస్తోందని తెలిపారు.గత కమిటీల ఆర్థిక లావాదేవీలు, ఆస్తుల వివరాలు ఎక్కడికి పోయాయో ఇప్పటికీ బయటకుఅంశమని పేర్కొన్నారు. ఈ ప్రశ్నలను తప్పించుకునేందుకే మళ్లీ అదే వర్గం ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారా అనే అనుమానం కలుగుతోందని వ్యాఖ్యానించారు. సంఘాలకు సంబంధం లేదని చెబుతూ, మరోవైపు కొన్ని సంఘాల ప్రాతినిధ్యం చూపించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి మార్పు వైపు అడుగులు వేయాలని, లేదంటే జర్నలిస్టుల ఐక్యత పూర్తిగా దెబ్బతిని, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం వంటి లక్ష్యాలు కేవలం,నినాదాలకే,పరిమితమయ్యే పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరించారు



# అంబటి సైదులు కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 16 (ప్రభాత వార్త):**

తిమ్మాపురం గ్రామానికి చెందిన అంబటి సైదులు అకాల మరణానికి చింతిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి మండల కోఆర్డినేటర్ జీడి వీరస్వామి మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు. అదేవిధంగా రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడిపెల్లి మధుసూదన్ రెడ్డి, మారం కోటి రెడ్డి, బింగి బాలరాజు, నల్లగుంట్ల నాగేందర్, బొడ్డు శ్రీను, చానాల శ్యామ్ రెడ్డి, జ్యోతుల వెంకన్న, ఈదునూరి రాము, మంగదుడ్ల కొండల్, అంబటి గిరి, జీడి శ్రావణ్, జీడి వెంకన్న, కర్ణాకర్, సుదీర్, కునుకుంట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి



**నేరేడుచర్ల ఏప్రిల్ 16 ప్రభాతవార్త** ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమనినేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు, ఆయన గురువారం నేరేడుచర్ల లోని రాచకొండ సీతారామ నరసయ్య టౌన్ హాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎండిఓ సోమ సుందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకాన్ని అర్హులైన వారందరికీ అందించడానికి అధికారులు కృషి చేయాలని కోరారు, ప్రభుత్వ పథకాలు అర్హత గల ప్రతి ఇంటికి చేరడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల సంక్షేమమే ఆశయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు, మండల వ్యవసాయ అధికారి జావేద్ మాట్లాడుతూ మండలంలో రైతు భరోసా కింద 11552 మంది రైతులకు 36.73 కోట్ల రూపాయలు, 4560 మంది రైతులకు 30.17 కోట్ల రుణమాఫీ అయినట్లు,67 రైతులకు 3.35 కోట్ల రైతు బీమా మంజూరైనట్లు తెలిపారు, తహసిల్దార్ సురగి సైదులు మాట్లాడుతూ మండలంలో5476 నూతన రేషన్ కార్డులు ,158 మందికి కల్యాణ లక్ష్మి, 12 మందికి షాదీ ముబారక్ పంపిణీ చేసినట్లు వెల్లడించారు, నేరేడుచర్ల పెంచికల్ దిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పున్న నాగిని, సీతా మహాలక్ష్మి లు ప్రభుత్వం అందజేస్తున్న 102,108 సేవల గురించి వివరించారు, బాలికలకు ప్రభుత్వం అందజేస్తున్న క్యాన్సర్ టీకాలను తప్పనిసరిగా వేయించు కోవాలని సూచించారు, ఏటీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో 8080 ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసినట్లు, 2790 మంది మహిళలకు 24.25 కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేసినట్లు పేర్కొన్నారు, ఎస్ఐ రవీందర్ మొబైల్ డ్రైవింగ్ ప్రమాదము నేరమని, డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడవద్దని, డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని, ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారందరూ హెల్మెట్ ధరించాలని తెలిపారు, మధ్యమధ్యలో వాహనం నడపడం ప్రమాదకరమని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు, ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, మండల, పట్టణ ప్రత్యేక అధికారులు మోహన్ రావు, కే నరసింహారావు, డి ఎల్ పి ఓ నారాయణరెడ్డి, ట్రాన్స్కో ఏ డి ఏ నాగిరెడ్డి, ట్రాన్స్కో ఏ ఈ సృజన, మండల విద్యాధికారి బాలు నాయక్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రహీం, సర్పంచులు బుర్రి శ్రీనివాస్, చిన్న సోములు, పారేపల్లి సత్యనారాయణ, మాధవరెడ్డి, కౌన్సిలర్ శ్రీకాంత్, మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు, ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు

## గ్రామపరిశుభ్రత, త్రాగునీరులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

### జాయింట్ కలెక్టర్ సీతారామారావు




**మేళ్ళచెరువు ఏప్రియల్ 16ప్రభాతవార్త** స్థానిక మండల పరిషత్ కార్యాలయములో గురువారం మండలస్థాయి ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా జరిగిన సభలో జిల్లా అధనపు కలెక్టర్ సీతారామారావు మాట్లాడుతూ గ్రామాలలో పరిశుభ్రతకు, త్రాగునీరు, మంచినీటి పథకాలకు బోరింగుల మరమ్మత్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలన్నీ గ్రామీణ ప్రజలకు సక్రమంగా అంధించేందుకు ప్రజాప్రతినిధులు, మండల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అని అన్నారు. మండల కేంద్రమైన మేళ్ళచెర్వులో పురవీధుల మురికికాలువల పరిశుభ్రతను పట్టించుకోవటంలేదని సభలో కొందరు అధనపు కలెక్టర్కు ఫిర్యాదు చేసారు. దీనిపై స్పందించిన అధనపు కలెక్టర్ మండల కేంద్రం మేళ్ళచెరువులో గ్రామ పరిశుభ్రత పట్ల పూర్తి స్థాయిలో శ్రద్ధతీసుకోవాలని అన్ని వీధులను మురికికాలువలను వెంటనే పరిశుభ్రం చేయించి వారం రోజుల లోపులలో మండల అధికారులు లిఖితపూర్వకమైన నివేధికను తనకు అంద చేయాలని ఆదేశించారు. ఈ సభలో మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా కోఆపరేటివ్ బ్యాంకుల అధికారి ప్రవీణ్కుమార్, తహశీల్దార్ నూకల రాజేందర్రెడ్డి, యం.పి.డి.ఓ. ఖాజా అజ్గర్ అలీ, యస్.ఐ. పరమేశ్, మండల విద్యాధికారి షేక్ ఫాతిమాబేగం, మండల వ్యవసాయాధికారి జాకోత్ పద్మ, ఎ.పి.ఓ. కన్నెకంటి శైలజ, ఎ.పి.యం. బొల్లెంపంగు సుధాకర్, యం.పి.ఓ. కుడుముల జగదీష్కుమార్, అబ్దుల్ సుభానీ, గోపిశెట్టి చంద్రకళ, కార్యదర్శులు అబ్దుల్ ఫరీద్, పవన్ కుమార్, మోసిన్, గురవారెడ్డి, ఉపేంధర్, వీరబాబు, నాగేంద్రబాబు, రశీదు, రామకృష్ణ, సునీత, వెంకటేశ్వర్లు, శ్యాంకుమార్, దీప్తి, స్థానిక సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డితో పాటు అన్ని గ్రామాల సర్పంచ్లు, అన్ని శాఖల అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణమహోత్సవం

**మేళ్ళచెరువు ఏప్రియల్16 ప్రభాతవార్త**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభూశంభులింగేశ్వరస్వామివారి ఆలయములో గురువారం మాసశివరాత్రి సంధర్భముగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గణపతి ఆరాధన, పుణ్యాహావచనం,యజ్ఞోపవీతధారణ, కంకణ ధారణ, స్వామి వారిని, అమ్మవారిని వివిధరకాల పూలతో ఆలంకరణ, పట్టువస్త్రాల సమర్పణ, జిలకరబెల్లం, మాంగల్యపూజ, మాంగల్యధారణ, తలంబ్రాలు, మంగళ హారతులు, గుడిసేవలు, అన్న ప్రసాదవితరణ, దైవనామస్మరణ, భజనా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, చైర్మన్ వెండ్లి లచ్చయ్య, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సాయిమహేశశర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నరసింహారెడ్డి, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీసేవలు

**మేళ్ళచెరువు ఏప్రియల్16ప్రభాతవార్త**

స్థానిక శ్రీషిర్డిసాయిబాబా ఆలయంలో గురువారం సందర్భముగా పల్లకీ సేవలు, హారతులు, సహస్రనామార్చనలు, అభిషేకములు, దైవ నామస్మరణ భజనలు, గుడిసేవలు, శ్రీ దత్తాత్రేయస్వామి వారికి, శ్రీ గణపతిస్వామివారికి అష్టోత్తరశతనామార్చనలు, విశేషపూజలు, అర్చనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందించిన రావిపహాడ్ సర్పంచ్

**పాలకీడు ఏప్రిల్ 16, ప్రభాత వార్త**



పాలకీడు మండలంలోని రావిపహాడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కొత్తపెల్లి సుశీల ఏసు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన సందడి లక్ష్మి, భర్త రామకృష్ణ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో 60, వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం సునీత, సైదులు, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# హుజూర్ నగర్ వార్త

## స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం

**నేరేడుచర్ల ఏప్రిల్ 16 ప్రభాతవార్త**



స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పారేపల్లి శేఖర్ రావు ఆరోపించారు ఆయన గురువారంనేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో సిరికొండ శీను అధ్యక్షతన నిర్వహించిన రైతు సంఘం రెండవ మహాసభలో పాల్గొనిమాట్లాడుతూ రైతు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలువిఫలమై రైతు వ్యతిరేక ప్రభుత్వాలుగా మిగిలియాయని ఆరోపించారు, పరిశ్రమలలో తయారుచేసిన వస్తువులకు యాజమాన్యం ధర నిర్ణయిస్తే రైతు పండించిన పంటకు రైతు ధర నిర్ణయించే అధికారం లేదని అన్నారు రైతు భరోసా ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు రానున్న కాలంలో యూరియా యాప్ నుతొలగించాలని డిమాండ్ చేశారు ఈ మహాసభలో రైతు సంఘం మండల కార్యదర్శి పాతూరి శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను రైతు సంఘం నాయకులు కట్ట మధుబాబు బొప్పని రాణమ్మ అలవాల శ్రీధర్ బుడిగ ధనంజయ చలసాని అప్పారావు సిరికొండ సత్యం పర్సనబోయిన సైదులు గజగంటి దేవయ్య తదితరులు పాల్గొన్నారు

## వాసవి, వనితక్లబ్ల ఆధ్వర్యంలో కళాకారులకు సన్మానం

**నేరేడుచర్ల ఏప్రిల్ 16 ప్రభాతవార్త**



నేరేడుచర్లవాసవి క్లబ్, వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో నంది అవార్డు గ్రహీత దొంతగాని వెంకటేశ్వర్లు , కళాకారులు సాలెం కృష్ణయ్య, తాళాల రావులమ్మ లో ను గురువారం పూలమాలలతో శాలువాలతో ఘనంగాసన్మానించారు, ఈ సన్మాన కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు నీలా రామ్మూర్తి ప్రధాన కార్యదర్శిచెరుకు రాము, కోశాధికారి చార గుండ్ల వెంకటేశ్వర్లు, మాజీ డిస్టిక్ ఇన్చార్జులురాచకొండ శ్రీనివాసరావు ,కందిబండ శ్రీనివాసరావు, కొత్త లక్ష్మణ్ ,వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు పోలిశెట్టి వెంకటేశ్వర్లు ,మాజీ అధ్యక్షులు ఊటుకూరు నటరాజ్ , మాజీ కోశాధికారి ఉప్పల పుల్లయ్య క్లబ్ సభ్యులు పారేపల్లి అశోక్ తాళ్లూరి శ్రీనివాస్ చందా కిషన్ పాల్వాయి గోపాలకృష్ణ దొంతగాని దుర్గమ్మ గోధుమల దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడిన వాహనాలకు నేడు వేలం

**హుజూర్ నగర్ క్రైమ్,ఏప్రియల్ 16 , ప్రభాతవార్త :**

హుజూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసు లలో పట్టుకున్న వాహనాలను బహిరంగ వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సి ఐ నాగార్జునరెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ 17 న హుజూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో సీజ్ చేసిన 6 వాహనాలను జిల్లా ఎక్సైజ్ సూప రింటెండెంట్ ఆర్. లక్ష్మానాయక్ ఆద్వర్యంలో వేలంవేయనున్నట్లు తెలిపారు . వేలం లో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు అదే రోజు ఉదయం 9 నుండి స్టేషన్ నందు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని సి ఐ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలి

**తుర్కపల్లి ,ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చిదిద్దడానికి సర్పంచులు అధికారులు తమ వంతు కృషి చేయాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ మోతిలాల్ లు అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మండల స్థాయి సభను ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అన్ని శాఖల అధికారులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకొని వచ్చి సమస్యల పరిష్కారానికి కృషిచేసి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లాలని అన్నారు. సమస్యను గుర్తించి స్థాయి అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించి ప్రజలకు న్యాయం చేకూరాల చూడాలని అన్నారు. వేసవి కాలం దృశ్య గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా అధికారులు నిరంతరం కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో కావలసిన మౌలిక సదుపాయాల కల్పనలో ముందుండాలని అన్నారు .దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు



లేకుండా చూడాలని అన్నారు .గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు, మండల సమస్యల పరిష్కారానికి మండల సభలు ఉపయోగపడతాయని అన్నారు .ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవికుమార్, ఎస్సై తక్యుద్దీన్, పిహెచ్సి డాక్టర్ రుచిరారెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ మంజుషారాణి, ఏవో శ్రీ ఉమా, విద్యుత్ ఏఈ బిక్షపతి, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ అనంతరెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నజీమ్ మునిసా, హౌసింగ్ ఏఈ నరేష్, ఏపీఎం రమణ, సర్పంచులు చాడ భాస్కర్ రెడ్డి, సోముల వెంకటేష్, రాజారాం నాయక్, కవిత మంగితి, మోతీ రామ్ నాయక్ ,సంతోష ,కరుణాకర్, సుధాకర్, రజిని, సాయిలు, ధూప్ సింగ్ నాయక్ రజిత, లక్ష్మి, లావణ్య, రఘు, కమిలి, రాజశేఖర్ ,విజయ, సంతోష్ కుమార్ ,బద్దు నాయక్, సంతోష్ రెడ్డి, రేణుక ,అనురాధ, సిద్ధులు , అన్ని శాఖల అధికారులు,అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఆలేరు, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త):**



రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు, శారజీపేట గ్రామ సర్పంచ్ కంతి మధు సూచించారు. గురువారం ఆలేరు మండలం శారజీపేట గ్రామంలో ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, ఏపీఎం సత్యనారాయణ,, ఏఎంసీ డైరెక్టర్ కిష్టయ్య, సీసీ సరస్వతి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, టెక్నికల్ అసిస్టెంట్ చారి, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు మమత, ఉప సర్పంచ్ శ్రీధర్, వార్డు సభ్యులు నాగరాజు, శ్రీను, నరేష్, బాలరాజు, సీసీ ఆనంద్, ఏఈఓ భార్గవి, గ్రామ శాఖ అధ్యక్షులు చిలుకు నాగరాజు, రమ, శ్రీలత, రామ్ నర్సయ్య, సరిత, భాగ్య, సాఫియా, రాణి ,శైలజ, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు

## సంఘం తరఫున బియ్యం, నగదు అందించిన కేదారి...

**రాజాపేట ఏప్రిల్ 16 ప్రభాతవార్త**



రాజపేట మండలం కుర్రారం గ్రామంలో బూరు పోశెట్టి ఇటీవల కళ్ళు గీసే క్రమంలో తాటి చెట్టు పైనుండి పడి మృతి చెందగా గురువారం రాజపేట మండలం కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం చేయగా, రాజపేట ఉప సర్పంచ్ కేదారి గౌడ్ 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల అధ్యక్షుడు పాండవుల లక్ష్మణ్ గౌడ్, గౌరవ అధ్యక్షు లు గోపగాని యాదగిరి గౌడ్ కార్యదర్శి సత్యనారాయణ గౌడ్ ఉపాధ్యక్షులు గోపాల్ గౌడ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్ గౌడ్ ఉప సర్పంచ్ కేదారి గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు గ్రామ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ బసవరాజు గౌడ్ బసవయ్య గౌడ్ లక్ష్మణ్ గౌడ్, యాదగిరి గౌడ్ లక్ష్మీనారాయణ గౌడ్ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కుటుంబాన్ని పరామర్శించి మానసిక ధైర్యాన్ని అందించారు.

## చేనేత కార్మికులు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలి

**ఆలేరు, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త):**




చేనేత కార్మికులు తమ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించి, ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు సూచించారు. గురువారం ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని గౌడ సంఘం భవనంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేనేత కార్మికుల కోసం నిర్వహించిన నేతన్న ఆరోగ్య భరోసా మెగా వైద్య శిబిరం కార్యక్రమం ను మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన పరీక్షలతో పాటు తగిన ఔషధాలు అందజేశారు. అదేవిధంగా కార్మికులకు హెల్త్ కార్డులు పంపిణీ చేసి, వారి పూర్తి వైద్య వివరాలు (మెడికల్ హిస్టరీ) నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా చేనేత కార్మికుల ఆరోగ్య పరిస్థితిపై సమగ్ర అవగాహన ఏర్పడిందని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బాలమణి భాస్కర్ మాట్లాడుతూ, చేనేత కార్మికులు వృత్తిపరంగా అనేక శారీరక సమస్యలను ఎదుర్కొంటారని, వారికోసం ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. మనోహర్ మాట్లాడుతూ, ఆరోగ్య సమస్యలు ఉన్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకుని చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు,డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, ఏ డి (హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్) శ్రీనివాస్, ,కౌన్సిలర్ లు పాకాల మోనిక హరీష్, వానరసి మరియమ్మ మార్క్,బీజాని కళ్యాణి, బోట్ల సంపత్, పాశికంటి సంపత్, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ హైమావతి, నాయకులు చింతకింది మురళి, తాళ్లపల్లి మహేష్, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్, దూడల రాజశేఖర్, చింతకింది సిద్ధులు, పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**తుర్కపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త** చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని గంగ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాల మల్లయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ట్రస్ట్ అడ్వైజర్ల సేర్ల అనిల్ ముఖ్య అతిథి ఏ భాస్కర్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా బిర్రు మల్లయ్య మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిత్యవసర వస్తువుల పంపిణీ ,ఎండాకాలంలో అనేకచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు .ఈ సందర్భంగా ఆయనను సేర్ల అనిల్, ఏ భాస్కర్ రెడ్డిలు సన్మానించి అభివందించారు. ట్రస్టు రాబోవు కాలంలో ఈ ప్రాంతంలో గోశాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభు లింగ, పుట్ట మల్లేష్, రమేష్ పాల్గొన్నారు




## బీర్ల సవాల్‌ను స్వాగతిస్తున్నాం: కల్లూరి

**రాజాపేట ఏప్రిల్ 16 ప్రభాతవార్త**



రాజాపేట మండలం చల్లూరు గ్రామంలోని 322 సర్వే నెంబర్ క్రషర్ వ్యవహారంలో చర్చకు సిద్ధమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేసిన సవాల్ ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి స్వాగతించారు. వివాదాస్పదంగా మారిన సదరు క్రషర్ వద్దే ఈ బహిరంగ చర్చ నిర్వహిద్దామని, ఎమ్మెల్యే బిజీ షెడ్యూల్ దృష్ట్యా మీరు తేదీని ఖరారు చేస్తే తాము రావడానికి సిద్ధమని ప్రకటించారు. జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులు, మేధావులు, అన్ని రాజకీయ పార్టీల నేతలు, జర్నలిస్టుల సాక్షిగా ఈ చర్చ జరగాలని డిమాండ్ చేశారు. చల్లూరులో రాత్రింబగళ్లు అక్రమంగా బ్లాస్టింగ్‌లు జరుగుతున్నా ఎందుకు మోనంగా ఉన్నారో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. అక్రమాలను ప్రశ్నిస్తే సోషల్ మీడియా పేరుతో కేసులు పెడతామని బెదిరించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని మండిపడ్డారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, తక్షణమే సదరు క్రషర్ కార్యకలాపాలను నిలిపివేయించి విచారణ జరిపించడం ద్వారా ఎమ్మెల్యే తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

## త్వరలో బకాయిలు చెల్లించే అవకాశం

### నార్మూల్ చైర్మన్ గుడిపాటి మధుసూధన్ రెడ్డి,



**రాజాపేట ఏప్రిల్ 16 ప్రభాతవార్త** త్వరలో బకాయిలు చెల్లించే అవకాశం ఉన్నదని నార్మూల్ చైర్మన్ గుడిపాటి మధుసూధన్ రెడ్డి తెలిపారు. గత రెండు, మూడు నెలలుగా జరుగుతున్న అన్ని పరిణామాల గురించి మేము మీకు ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామన్నారు. ఎన్డిడిపి తో మా యూనియన్ కుదుర్చు కోవాలనుకుంటున్న ఒప్పందం తుది దశకు చేరుకుందన్నారు. అందుకు అవసరమైన అవగాహన ఒప్పందం (ఎం. ఓ. యు )పై రాష్ట్ర ప్రభుత్వం సంతకం చేయాల్సి ఉన్నందున, సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శుల నుండి ఫైల్ ఆమోదం తుది దశకు చేరుకుందని, మరో 3, 4 రోజుల్లో అన్నీ పూర్తవుతాయని , ఎన్. డి. డి. పి.తో ఒప్పందం కుదురుతుందని, రావలసిన డబ్బు లభించే అవకాశం ఉందన్నారు . సంస్థ చైర్మన్‌గా తాను హామీ ఇస్తున్నానన్నారు. పాడి రైతుల బకాయి ఉన్న పాల బిల్లుల మొత్తం వచ్చే బుధవారం, అనగా 22 వ, నాటికి తప్పకుండా జమ చేయబడుతుందని ధీమాగా చెప్పారు. జరిగిన ఆలస్యానికి చింతిస్తూ, ఇన్ని రోజులు ఓపికగా వేచి ఉన్న రైతుల ్దరికీ ధన్యవాదాలు చెబుతూ, ఈ విషయంలో ్దదరూ సహనం వహించి, మన సంఘానికి యధావిధిగా పాలు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా నన్నారు. నర్మాక్ సంస్థ సజావుగా నడవడానికి సహాయ సహకారాలు అందించాలని రైతు సోదరులందరినీ అభ్యర్థిస్తున్నట్లు గుడిపాటి మధుసూదన్ రెడ్డి చెప్పారు

## ఫీల్డ్ అసిస్టెంట్ల ను సన్మానించిన అడిషనల్ కలెక్టర్



**తుర్కపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త** యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఉపాధి హామీ పనిలో అత్యధిక ఎన్.ఎం.ఎం.ఎస్ ద్వారా హాజరు పరుస్తూ, అత్యధిక కూలీలతో పని చేసిన 13 మంది ఫీల్డ్ అసిస్టెంట్ ను గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు శాలువాతో సన్మానించి, 1000 రూపాయల ప్రైజ్ మనీ అందజేసి అభినందించారు. తుర్కపల్లి మండలానికి చెందిన ఇబ్రహీంపూర్ ఫీల్డ్ అసిస్టెంట్ గడిపే ఇంద్రయ్య, తిరుమలపురం ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్, ములకలపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత లు మండలానికి చెందిన ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉండడం పట్ల మండల అధికారులు, మండల ప్రజలు వర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగిరెడ్డి, అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ మందడి ఉపేందర్ రెడ్డి, పాల్గొన్నారు

## అంగన్వాడి సూపర్వైజర్ పై చర్యలు తీసుకోవాలి

**నూతనకల్... ఏప్రిల్ 16 ప్రభాతవార్త.**

..ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో పంచాయతీ కార్యదర్శులపై చిన్న చూపు వైఖరిని ప్రదర్శిస్తూ మాట్లాడిన ఐసిడిఎస్ సూపర్వైజర్ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని మండల పంచాయతీ కార్యదర్శులు గురువారం ఎంపీడీవో సునీతకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయి సమావేశంలో సూపర్వైజర్ మాట్లాడుతూ గ్రామంలో గల పంచాయతీ కార్యదర్శులకు అంగన్వాడి కేంద్రాలను సందర్శించే, రికార్డులను పరిశీలించే



ఎటువంటి హక్కులు లేవని మీరంతా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమేనని మేమంతా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులమని మీరు చిన్న సాయి కావున మీకు ఎలాంటి అధికారం లేదని సభాముఖంగా మాట్లాడడం సరికాదని వారన్నారు మండల కార్యదర్శులు అందరూ అంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు




## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై మండల ప్రత్యేక సమావేశం

**తిరుమలగిరి ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ బి లాజర్ అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం గురువారం నాడు నిర్వహించారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారి సూర్యాపేట జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య హాజరయ్యి నో హెల్మెట్ నో ఎంట్రీ తీర్మానాన్ని సభా వేదికగా నిర్మాణం చేశారు మండల స్థాయి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమ తమ నివేదికలను సమావేశంలో ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో తాటిపాముల సర్పంచ్ బోయపల్లి కృష్ణయ్య ఇందిరమ్మ ఇళ్లు, కరెంటు సమస్యలు, త్రాగునీరు గురించి, గ్రామంలో ప్రైవేట్ పాఠశాలల అడ్మిషన్ కోసం జరుగుతున్న ప్రచారాలను నివారించాలని , గుండెపురి సర్పంచ్ కొమ్ము సోమన్న కరెంట్ సమస్యలు గురించి, కోక్య నాయక్ తండ సర్పంచ్ ప్రేమకుమార్, చింతలకుంట తండ సర్పంచ్ సి సి రోడ్స్ మరియు ఇందిరమ్మ ఇండ్ల పై వారి సమస్యను సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి



తుంగతుర్తి వ్యవసాయ డైరెక్టర్ ఎల్ రమేష్ , తిరుమలగిరి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శ్రీమతి ఎల్సోజు చామంతి నరేష్ తిరుమలగిరి తహసీల్దార్ బాశెట్టి హరిప్రసాద్, తిరుమలగిరి ఎస్సై జి వెంకట్ రెడ్డిమండల విద్యాధికారి శాంతయ్య వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రావు, ఆరోగ్య అధికారి వందన హౌసింగ్ ఏఈ మోనిక, మిషన్ భగీరథ డి ఈ జూన్ ఫ్రైడ్, ఏఈ మహేష్ ఎలక్ట్రిసిటీ ఏఈ గిరిబాబు ఏపీఎం లక్ష్మి ౹ అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, వార్డు మెంబెర్స్ , పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## తిరుమలగిరి మున్సిపాలిటీ కో ఆప్షన్ మెంబర్ల నామినేషన్లు

**తిరుమలగిరి ఏప్రిల్ 16 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో కో ఆప్షన్ ఎన్నికకు నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ అభ్యర్థులు గుగులోత్ దేశ నాయక్. షేక్ యాకుబ్ పాషా. మహమ్మద్ జకియా మోడపు పద్మ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి వైస్ చైర్మన్ గోవిందమ్మ రవీందర్ మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ బిఆర్ఎస్ నాయకులు యాకూబ్ నాయక్ రమేష్ పనిగిరి యాదగిరి బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 16 (ప్రభాత వార్త):**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి తక్షణమే నిధులను విడుదల చేయాలని బీఆర్ఎస్ సర్పంచులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పటివరకు గ్రామాలకు నయా పైసా కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభల కోసం టెంట్లు, కుర్చీల ఖర్చుతో ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని విమర్శించారు. ఈ గ్రామసభల్లో ప్రజలు చేసుకున్న దరఖాస్తులు పరిష్కారం కాకుండా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పేరుకుపోతున్నాయని పేర్కొంటూ,



ప్రజాపాలన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మండల సర్పంచులు వల్లపు గంగయ్య, కర్నాటి వెంకన్న, బొడ్డు ఇందిరా సోమరాజు, మేడి వీరస్వామి, అంకిరెడ్డి వీరాంజనేయులు, బానోతు సైదులు, నున్న యాదగిరి, కేలోతు కాంతమ్మ హరిలాల్, కలకోట్ల శైలేందర్ పాల్గొన్నారు.

## అర్వపల్లి మండల పరిషత్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం



**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 16 (ప్రభాత వార్త):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై అర్వపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ప్రోగ్రాం స్పెషల్ అధికారి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెర్ప్, పోలీస్, విద్య, వైద్య, విద్యుత్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమస్యలు, వాటి పరిష్కారానికి ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, భవిష్యత్తులో అమలు చేయాల్సిన ప్రణాళికలను వివరించారు. గ్రామ సర్పంచ్‌లు తమ గ్రామపంచాయతీలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోరారు. ఇదే సందర్భంగా "నో హెల్మెట్-నో డ్రైవింగ్" పై అర్వపల్లి ఎస్ఐ సైదులు హాజరైన వారితో ప్రమాణం చేయించారు. ఈ సమావేశంలో నాగారం సీఐ నాగేశ్వర్ రావు, తహసీల్దార్ శ్రీకాంత్, విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్, వైద్య అధికారి భూక్యా నగేష్ నాయక్, ఎంపీవో సందీప్, సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, వివిధ శాఖల అధికారులు, వార్డ్ సభ్యులు, ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తాసిల్దార్

**తిరుమలగిరి ఏప్రిల్ 16 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆ గ్రామ సర్పంచ్ కుంభం మంజుల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో, తిరుమలగిరి తాసిల్దార్ హరిప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ధాన్యం పులి కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ఐకెపి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు విక్రయించాలని వారు సూచించారు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధర పొందాలని వారన్నారు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో విజయ్ కృష్ణ రెడ్డి మండల రెవెన్యూ అధికారి సుజిత్ రెడ్డి , గ్రామ ఉపసర్పంచ్ ఆలకుంట్ల వెంకటమ్మ , వార్డు మెంబర్ బొడ్డు సంతోష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరటి సోమిరెడ్డి మండల రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, మాజీ వార్డ్



మెంబర్ మురిగార్దుల వెంకన్న సంకపల్లి దామోదర్ రెడ్డి పొడిచేటి జగత్ దూపటి రాములు దండిగ లింగన్న కడారి శ్రీశైలం బొమ్మరి యాకన్నఐలబోయిన కృష్ణ, చిలుకలు లింగయ్య కిషన్ నాయకక్ ఆలకుంట లింగయ్య కుంభం సతీష్ గౌడ్ రవి నాయక్ మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**నూతనకల్..ఏప్రిల్ 16 ప్రభాతవార్త...**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులు ప్రజాప్రతినిధులపై ఉందని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మండల ప్రత్యేక అధికారి బాలునాయక్ కోరారు. గురువారం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సునీత అధ్యక్షతన మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు ప్రభుత్వ పథకాలు చేపట్టే కార్యక్రమాలు లబ్ధిదారుల వివరాలను సమావేశంలో వెల్లడించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాలలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సంక్షేమ పథకాలు అమలు అయితే ప్రభుత్వ లక్ష ... య్యం

నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంతో సమావేశాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు తుంగతుర్తి సీఐ నరసింహారావు స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ గుగులోత్ కృష్ణా నాయక్ గాడుదుల లింగరాజ్ యాదవ్ జయ కుమార్ చురుకంటి లావణ్య జటంగి నాగలక్ష్మి ౹ ఆయా గ్రామాల సర్పంచులు వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సురక్షిత ప్రసూతి

**మోతె, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

..మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది అందించిన మెరుగైన సేవలతో గురువారం సాధారణ ప్రసూతి విజయవంతంగా నిర్వహించారు. సకాలంలో వైద్య సేవలు అందించడంతో తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన కొర్ర మంజుల ప్రసవ వేదనతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరగా, వైద్య సిబ్బంది పర్యవేక్షణలో సాధారణ ప్రసూతి జరిపి మగ శిశువుకు జన్మనిచ్చింది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిణి భవాని మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీలు సురక్షి త ప్రసూతుల కోసం ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని సూచించారు. సిబ్బంది, ఆశా కార్యకర్తల సమన్వయంతో ఈ ప్రసూతి విజయవంతంగా నిర్వహించామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## స్వచ్ఛ సర్వేక్షన్ లో జాతీయ స్థాయిలో గుర్తింపుకు సహకరించాలి



**.సూర్యాపేట ఏప్రిల్ 16 (ప్రభాత వార్త)**

:స్వచ్ఛ సర్వేక్షన్ 2026లో సూర్యాపేట పట్టణానికి జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తెచ్చుకోవాలంటే ప్రజల భాగస్వామ్యం కీలకమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2026లో భాగంగా గురువారం భాస్కర్ ఇన్ బ్యాంకెట్ హాల్ లో పట్టణంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్ యజమానులతో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉందన్నారు. తిన్న ఆహారం వృథా కాకుండా హోటల్ యజమానులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే వ్యర్థాలను వినియోగించి బయోగ్యాస్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2026లో సూర్యాపేట పట్టణాన్ని జాతీయ స్థాయిలో మరింత ముందుకు తీసుకెళ్లాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు చురుకుగా పాల్గొని సూర్యాపేటకు మరొక్కసారి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ ఇళ్లలో తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి ఇవ్వాలని, మురికి కాలువల్లో చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత పట్టణంగా సూర్యాపేటను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ సి. హెచ్. హనుమంత రెడ్డి మాట్లాడుతూ, 2026లో సూర్యాపేటను జాతీయ స్థాయిలో ముందుకు తీసుకెళ్లడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, సూచనలు, సలహాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా, మున్సిపల్ మేనేజర్ బుచ్చి బాబు,, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, డీఈ సత్యారావు, టీపీఓ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ యండి గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, యాదగిరి టెక్నికల్ పర్సన్ రంజిత్ కుమార్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ దిలీప్ పట్టణంలోని ఫంక్షన్ హాల్ రెస్టారెంట్, హోటల్స్ యజనులు తదితరులు పాల్గొన్నారు.




## అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరాలి



**మోతె, ఏప్రిల్ 16 ప్రభాత వార్త.**

.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు కృషి చేయాలని డి ఏ ఓ శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారము మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో ఆంజనేయులు అధ్యక్షతన మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి, వాటి అమలు విధానం గురించి అధికారుల తెలియజేశారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షి స్తూ, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ వెంకన్న , డిటి పుష్ప, ఎంపీఓ కృష్ణవంశీ , కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ,ఏవో అరుణ, ఎంఈఓ గోపాలరావు ,పీఆర్ ఏ ఈ రంగా రావు, ఏపీఎం మంజుల, ట్రాన్స్ కో ఏఈ శాంతి ,మెడికల్ ఆఫీసర్ భవాని, మండల పశు వైద్య అధికారి శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ ఏఈ ,ఏ ఎస్ఐ మల్లయ్య,తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు ,కార్యదర్శులు, పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ఎంపీ, ఎమ్మెల్యే



**మిర్యాలగూడ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య సలహాధారు వేం నరేందర్ రెడ్డి గురువారం పార్లమెంట్ లో ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా వెళ్లగా ఆయన వెంట నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘు వీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి లు హాజరైయ్యారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ ఉన్నారు.

## మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**పెద్దవూర ఏప్రిల్ 16 ప్రభాతవార్త**



మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి ఎస్సీ రాజకుమార్ అన్నారు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యచరణ ప్రణాళిక గురించి మండల సభలో డిపార్ట్మెంట్ వారిగా చేయు పనులను క్లుప్తంగా తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఉమాదేవి డిప్యూటీ తాసిల్దార్ శ్రీదేవి ఎస్సై ప్రసాద్, ఎంఈఓ తరి రాము, మెడికల్ ఆఫీసర్, మండల విద్యాధికారి, సిడిపిఓ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## చౌటుప్పల్ బస్టాండ్ ఎదురుగా ఓపెన్ ప్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి




**చౌటుప్పల్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**

చౌటుప్పల్ పట్టణం మీదుగా వెళ్తున్న హైదరాబాద్ విజయవాడ 65 రహదారి విస్తరణలో భాగంగా చౌటుప్పల్ లో బస్టాండ్ ఎదురుగా ఓపెన్ ప్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ డిమాండ్ చేశారు. గురువారం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ హైదరాబాద్ కు దగ్గరలో ఉండడం వలన 60 వేల జనాభా తో అభివృద్ధి జరుగుతున్న తరుణంలో నేషనల్ హైవే 65 విస్తరణలో భాగంగా కేవలం చిన్న కొండూరు రోడ్డు, తంగడపల్లి రోడ్డు, వద్ద మాత్రమే ఓపెన్ ప్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించడం వల్ల బస్టాండుకు వెళ్లాల్సినటువంటి బస్సులు, వాహనాలకు, ప్రయాణికులకు, ఇబ్బందిగా మారుతుందని అన్నారు. ఈ విషయం పై హైవే అధికారులు, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవాలని, బస్టాండు ఎదురుగా ఓపెన్ ప్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించి వ్యాపారస్తులను, స్థానిక ప్రజలను, కాపాడవలసినగా కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, రాగీరి కిష్టయ్య, నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, సప్పిడి శ్రీనివాసరెడ్డి, తూర్పునూరు మల్లేశా, చిగురు ఈదయ్య బి.స్వామి, సిల్వర్ జంగయ్య, మగుదల రాములు, పాల్గొనడం జరిగింది

## టీజీఈజెఎసి ఆధ్వర్యంలో నేడు కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన



**సూర్యాపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**

ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదుర్కొనే ప్రధాన డిమాండ్ల పరిష్కారానికై టీజీఇ జెఏసి సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో నేడు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లు అధిక సంఖ్యలో హాజరై విజయవంత చేయాలని టిజిఈ జేఏసీ సూర్యాపేట జిల్లా చైర్మన్ ఎస్ కే జానీమియా, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తంగేళ్ల జితేందర్ రెడ్డి లు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఇరిగేషన్ కార్యాలయం ఆవరణలో నిరసన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయుల రెండవ పిఆర్సి 51 శాతం ఫిట్మెంట్ తో వెంటనే అమలు చేయాలని, జూన్ 2 లోపు నివేదిక తెప్పించాలన్నారు. పెండింగ్ బిల్లులు13వేల కోట్ల బకాయిలు ఏక మొత్తంగా విడుదల చేసే పెన్షనర్ల ఇబ్బందులు తొలగించడంతో పాటు ఆరోగ్య కార్డులు అమలు చేయాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, 1.9.2004 ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన వారికి తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయులతో పాటు కార్మికులు పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిజిఈ జేఏసీ కో చైర్మన్లు ఎన్ సోమయ్య, పుప్పాల వీరన్న, పబ్బతి వెంకటేశ్వర్లు, గెజిటెడ్ అధికారుల సంఘం సెక్రటరీ పాండు నాయక్, రవికుమార్, కో చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, దండ శ్యాంసుందర్ రెడ్డి, భూపతి వెంకన్న, డిప్యూటీ సెక్రటరీ దున్న శ్యామ్, లక్కపాక ప్రవీణ్, డాక్టర్ బట్టు గోపి, కోశాధికారి ఆకాష్ వర్మ, గెజిటెడ్ లెక్చరర్ల సంఘం కార్యదర్శి కృష్ణ, ఎం సైదులు, పోతురాజు నరసయ్య, తదితరులు పాల్గొన్నారు

## సైనిక ప్రవేశ పరీక్షలో మెరిసినా మోనిక న్యూ మాంటిస్సోరి పాఠశాల విద్యార్థి

**పాలకీడు ఏప్రిల్ 16, ప్రభాతవార్త**



పాలకీడు మండల కేంద్రంలో ఉన్న మోనిక న్యూ మాంటి సోరి పాఠశాల విద్యార్థి తెలంగాణ రుక్మాపూర్ సైనిక్ పాఠశాల ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి అద్భుతమైన ఫలితాన్ని నమోదు చెసిన నేకర్నకటి మనీష్ తేజ్ మంగళవారం సాయంత్రం విడుదలైన ఫలితాల లో ఈ ఘనవిజయం సాధించిన విషయంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల కర స్పాండెంట్ ఆదిమల్ల గోపి మాట్లాడుతూ విద్యార్థి ఎంతో కష్టపడి శ్రమించి విజయం సాధించ డాని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి అవసరమైన మార్గదర్శకత అందిస్తూ, తెలంగాణ రత్నపూర్ సైనిక్ ప్రవేశ పరీక్షకు తగిన విధంగా సన్నిద్ధం చేసిన ఉపాధ్యాయుల కృషి అమోఘమని అభినందించారు. కావాలో , అలాగే ఈ విజయాన్ని సహకారించినా తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఫలితాల్లో అర్హత సాధించిన మా విద్యార్థి నేకర్నకటి మనీష్ తేజ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు సౌజన్య, మమత, మనిషా, పద్మ, మణెమ్మ, సునీత, ఝూన్సీ మరియు నాన్ టీచింగ్ శివ, ఇమామ్ ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయానికి పశుగ్రాసం అందజేత

**హుజూర్ నగర్ రూరల్, ఏప్రిల్ 16 ,ప్రభాతవార్త**



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరహా లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో ఉన్న గోమాతలకు మిర్యాలగూడ కు చెందిన ఒరుగంటి విజయ ప్రకాష్, రాధిక దంపతులు 50 మోపుల పశుగ్రాసాన్ని గురువారం అందజేశారు . ఈ సందర్భంగా ఆలయ పాలకవర్గం వారు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ పాలకవర్గం, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ వల్లపు దాసు సైదులు మృతికి సంతాపం

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :**



సూర్యాపేట సమీపం లో రోడ్డు ప్రమాదంలో మరణించిన హుజూర్ నగర్ కు చెందిన ఏ ఆర్ కానిస్టేబుల్ వలపుదాసు సైదులు మృతికి పలువురు నాయకులు, బంధువులు ఆయన మృత దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతిని సంతా పాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మున్సి పల్ చైర్మన్ దొంతగాని శ్రీని వాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గెల్లి రవి లు మాట్లా డుతూ సైదులు అకాల మరణం చెందడం బాధాకరమని వారి కుటుంబానికి అండదండగా ఉంటా మని అన్నారు. కుటుంబ సభ్యుల ను ఓదార్చి సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో దొంగ రి వెంకటేశ్వర్లు, గొట్టి రామయ్య, రామచంద్ర గౌడ్, వల్లపుదాసు కృష్ణ, బెల్లంకొండ శ్రీనివాస్, అట్లూరి హరి బాబు, జక్కుల వీరయ్య, బెల్లం కొండ అమర్, ఎడవెల్లి వీరబాబు, అనీఫ్, దొంతగాని జగన్, కాలనీ వాసులు బంధువులు పాల్గొన్నారు

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సమీక్ష సమావేశం

**గరిడేపల్లి,ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**

గరిడేపల్లి మండలంలోని రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ పురోగతిపై సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది హాజరై ప్రణాళిక అమలుపై సమగ్రంగా చర్చించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు మాట్లాడుతూ,ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రణాళిక ద్వారా గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ రంగాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని ప్రజలకు వివరించారు. పేదల సంక్షేమం,మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆరోగ్య, వ్యవసాయ,విద్య రంగాల్లో చేపట్టిన కార్యక్రమాల అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. ఇంకా పూర్తికాని పనులను వేగవంతం చేసి,నిర్ణీత గడువులో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు అందించే సేవల్లో పారదర్శకత, వేగం పెంచేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోనున్నట్లు సంబంధిత శాఖల అధికారులు తెలిపారు. ప్రతి శాఖ తమ లక్ష్యాలను సమయానికి పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన



సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ,ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుకు మరింత వేగం తీసుకురావడంలో కీలకంగా నిలవాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సిహెచ్ పార్థసారథి, తాసిల్దార్ స్రవంతి, ఎంపీడీవో సరోజ,ఏవో ప్రీతమ్ కుమార్, ఎంఈఓ ఛత్రు నాయక్, డాక్టర్ నరేష్, గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య, రాయని గూడెం సర్పంచ్ గుండు రామాంజిగౌడ్, ఏఎస్ఐ జగన్, ఏ పీ ఓ సురేష్,ఏపీఎం అజయ్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు,మండల అధికారులు,ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, రెవిన్యూ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలి

**హుజూర్ నగర్ రూరల్ ,ఏప్రిల్ 16 ,ప్రభాతవార్త :**



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరికి అందేలా అన్నీ శాఖల అధికారులు కృషి చేయాలని హుజూర్ నగర్ ఆర్డీవో వి శ్రీనివాసులు అన్నారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు రైతు భరోసా, మహిళా సంఘాల రుణాలు, గృహజ్యోతి, ప్రభుత్వ పాఠశాలు వాటి స్థితిగతులపై శాఖల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారి నుండి అప్లికేషన్లు స్వీకరించాలన్నారు.గ్రామాల అభివృద్ధికి అధికారులు ,ప్రజాప్రతినిధులు సమన్వాయంతో కలిసి పని చేయాలని సూచించారు.14 సంవత్సరాలు నిండిన బాలికలకు క్యాన్సర్ టీకాను తప్పనిసరిగా వేయించాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం తో పాటు అల్పాహారం కూడా ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ బండ కవిత, స్పెషల్ ఆఫీసర్ ఖాజా అస్గర్ అలీ,మండల విద్యాధికారి సైదా నాయక్, ఎంపీఓ లావణ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్ ,అన్ని శాఖల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

## రూ 35 వేల సీఎం సహాయనిధి చెక్కు పంపిణి



**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** హుజూర్ నగర్ పట్టణం లోని 14వ వార్డు పరిధి లోని తిలక్ నగర్ కు చెందిన కొల పూడి పెద్ద డేవిడ్ ఇటీవల మరణించగా సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ 35 వేల చెక్కును 14 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలపుడి యోహాన్, 28 వ వార్డు కౌన్సిలర్ నందిగామ శ్రీనివాస్ చేతుల మీదుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయం లో కుటుంబ సభ్యులు కోలపూడి డేవిడ్ కు ఆయన గురువారం అంద జేశారు. ఈ సందర్భంగా కోలపూడి యోహాన్ మాట్లాడుతూ కొన్ని నెల ల క్రితం పెద్ద డేవిడ్ అనారోగ్యం తో మరణించగా హాస్పటల్ ఖర్చుల నిమిత్తం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మున్సి పల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జు న రావుల ప్రత్యేక చొరవతో నిధు లు మంజూరయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దారపు రామ కృష్ణ, కోళ్లపూడి డేవిడ్, దుగ్గి సైదు లు, కోళ్లపూడి కాంతయ్య, లచ్చు మల్ల సైదులు, మువ్వ బాబులు పాల్గొన్నారు

## సోమవరం పాఠశాలకు గేటు బహుకరణ

**నేరేడుచర్ల ఏప్రిల్ 16 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామంలో ని మండల పరిషత్ , పీఎం శ్రీ ఉన్నతపాఠశాలలకువీకేవిఫౌండేషన్ చైర్మన్ కృష్ణవేణి తండ్రి దివంగత రిటైర్డ్ హిందీఉపాధ్యాయుడుఒరుగంటి మంగయ్య జ్ఞాపకార్థం సుమారు50 వేల రూపాయల విలువ గల గేట్లను విరాళంగా అందజేయగా గురువారం గ్రామ సర్పంచ్ రహీం ప్రారంభించారు, అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్నతంగా విద్యావంతులు ప్రభుత్వ ఉద్యోగులు గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయపడాలని ఆకాంక్షించారు ,వీకేవి ఫౌండేషన్ చైర్మన్ కృష్ణవేణి మాట్లాడుతూ మా నాన్న జ్ఞాపకార్థంగా పాఠశాలకు ముఖద్వారం ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో ఇలాంటి సేవ కార్యక్రమాలు చేపట్టి గ్రామస్తులకు సహాయ సహకారాల అందిస్తానని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థులచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ

**నేరేడుచర్ల ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా గురువారం నేరేడుచర్లపిఎంశ్రీ



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించి, రోడ్డు భద్రత నిబంధనలు నియమాలపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ ప్రస్తుత సోషల్ మీడియా ప్రభావంతో విద్యార్థులు,యువకులు అనేకమంది అవగాహన లోపంతో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురి అవుతూ తల్లిదండ్రులకు కడుపు కోత మిగులుస్తున్నారని విద్యార్థులు పాఠశాలకు తదితర రాకపోకలకు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రయాణించాలని, 18సం. వయస్సు తర్వాత డ్రైవింగ్ లైసెన్సు పొందిన తర్వాతనే డ్రైవింగ్ కొరకై ప్రయాణాలకు వాహనాలు ఉపయోగించాలని కోరారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు

# మోత్కూర్ నియోజకవర్గ ఉద్యమం పై రాజకీయ నీళ్లు

**మోత్కూరు ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

మోత్కూర్ నియోజకవర్గం ఏర్పాటుకు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని ఖివార్తాఖి దినపత్రిక లో వచ్చిన కథనానికి నాటి నుండి మోత్కూర్, గుండాల,ఆత్మకూ రు, అడ్డగూడూరు మండలాల నాయకులు చిరకాల కాంక్ష నెరవేర నున్న నేపథ్యంలో నియోజకవర్గ ఏర్పాటుకు మేధావులు, విద్యావంతులు, అఖిలపక్ష నాయకులు, అధికార పక్ష నాయకులు, ఉవ్వెత్తున ముందుకు వచ్చారు. దీంతో ఏకంగా ఒక ఉద్యమ పోరు చేయాలని కాంగ్రెస్ పార్టీతో సహా అఖిలపక్ష నాయకులు మరియు వివిధ సంఘాలు విద్యావంతులు ఉపాధ్యాయులు,మరియు మేధావులు, ముందుకు వచ్చి ఒక కమిటీ ఏర్పాటుకు సన్నాహా సమావేశం ఏర్పాటు చేశారు. దీనితో ఉద్యమ ఉవ్వెత్తున లేస్తుందని ఈ ప్రాంత ప్రజలు ఆకాంక్షి ంచారు. కానీ ఆదిలోనే హంస పాదు అన్నట్టు మోత్కూర్ నియోజకవర్గం సాధన సమితి కమిటీ వేయాలని అనుకున్నారు. కానీ సమావేశానికంటే ముందే ఆ కమిటీకి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సారథ్యం వహించాలనుకున్నారు. కానీ ఉద్యమానికి బలంగా నడవాలంటే ప్రతిపక్ష నాయకులు మరియు ఇతర సంఘాల నాయకులు కన్వీనర్ గా ఉంచి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని అనుకున్న సందర్భంలో కమిటీని వేయకుండా ఎమ్మెల్యే మందుల సామెల్ అడ్డుపడ్డట్టు విశ్వసనీయంగా తెలిసింది. అంతేకాకుండా తన నాయకత్వాన ఉద్యమాన్ని నడిపి నియోజకవర్గాన్ని సాధించాలని తనకి ఆ క్రెడిట్ తగ్గాలని ప్రయత్నించడం బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా రాష్ట్ర నాయకులు ఉద్యమాన్ని నడిపించి తాము ఆ క్రెడిట్ సాధించాలని ప్రయత్నించడం, బిజెపి నాయకులు కూడా కేంద్రంలో అధికారంలో ఉన్నందున కేంద్రమంత్రుల ద్వారా మాకు సాధించే అవకాశం ఉంటది ఆ క్రెడిటమాకే దక్కాలని, ఎవరికి వారే ం౦ా జ క ీ య ౕ ం ఆధిపత్యం కోసం నియోజకవర్గ సాధన సమితిలో పట్టు కోసం ప్రయత్నం జం౯గడంతో నియో జకవర్గ సాధన సవి ౦తి ఉద్యమ నీరు కారిందని పల ౦వురు ప్రభా తవార్తతో అభిప్రాయ వ్యక్తం చేశారు. సాధన సమితి కమిటీ మొదటి సమావేశంలోనే ఎవరి ఆలోచన వారితో కమిటీ వేయకుండా వాయిదా వేశారు. నియోజకవర్గ సాధించడంలో మొదలు ఖివార్త ఖిబ్యానర్ పైనే కథనాలు రావడం ప్రజల్లో మేధావులు రాజకీయ నాయకులలో ఆకాంక్షకు అనుగుణంగా స్పందన రావడం అడుగులు ముందుకు వేయడం సంతోషకరమైన విషయమైనప్పటికీ, రాజకీయ ప్రమేయంతో కమిటీ వేయకపోవడంతో ఉద్యమానికి ముందుకు వచ్చిన పలువురు నిరాశ నిస్పృహ వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి రాజకీయ ప్రమేయ లేకుండా మోత్కూర్ నియోజకవర్గ సాధన సమితి జేఏసీ ద్వారా ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఈ ప్రాంత ప్రజలు బలంగా కోరుకుంటున్నారు




## నల్ల బ్యాడ్జీలతో నేడు జిల్లావ్యాప్తంగా ఉద్యోగుల గర్జన

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడంలో జాప్యం జరుగుతుండటంతో అసంతృప్తి ఉధృతమవుతోంది. తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు నేడు మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ స్థాయిలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లాలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఐడీఓసి కార్యాలయంలో జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఎ. అలాగే ప్రభుత్వ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.13 వేల కోట్ల బిల్లులు విడుదల కాకపోవడం వల్ల ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు కీలకమైన ఉద్యోగుల ఆరోగ్య పథకం ను తక్షణమే పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ప్రస్తుతం అమలులో ఉన్న కొత్త పెన్షన్ విధానం ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం ను యథావిధిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. ఉద్యోగుల భవిష్యత్ భద్రత కోసం ఈ అంశాలు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. నేడు నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని మండలాలు, డివిజన్లు, జిల్లా స్థాయిలలో ఒకేసారి పెద్ద ఎత్తున నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు.. అవసరమైతే రాబోయే రోజుల్లో మరింత ఉధృతమైన ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు భగత్, పీఆర్‌టీయూ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, యుటిఎఫ్ అధ్యక్షుడు యాదయ్య, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ ప్రసాద్, కార్యదర్శి శ్రీనివాస్, ట్రస్సా అధ్యక్షుడు కృష్ణ, టీఎన్జీవో నాయకులు శ్రీకాంత్, శశికాంత్, డీటీఎఫ్ నాయకులు లక్ష్మీ ్మ నరసింహ, శైలజ, శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి లింగయ్య, దుర్గాప్రసాద్, యుఐఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ లోకి వారాల రేవంత్ రెడ్డి చేరిక



**భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్16, ప్రభాత వార్త:**

మండల పరిధిలోని శివారెడ్డి గూడెం గ్రామానికి చెందిన వారాల రేవంత్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్,జిల్లా నాయకులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్,సామ మధుసూదన్ రెడ్డి,మర్రి నరసింహ రెడ్డి ,సర్పంచ్ బొక్క మల్లారెడ్డి, ఉపసర్పంచ్ చిలుకల సంతోష్ యాదవ్, వారాల రామచంద్రారెడ్డి, నారీ మహేష్, చినుకుల శివకుమార్ ,సరసాని కృష్ణవేణి వారాల కరుణా తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్తు అంతరాయం

**చిలుకూరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

:చిలుకూరు మండల పరిధిలోని విద్యుత్ ఉపకేంద్రం లో మరవతుల కారణంగా శుక్రవారం ఉదయం 7 గంటల నుండి ఒంటి గంట వరకు చిలుకూరు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది, విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని విద్యు త్ ఏఈ తెలిపారు, విద్యుత్ నిలిపివే గ్రామాలు జానకి నగర్, దూదియా తండా,, నారాయణపురం, సీతారాంపురం, శీతల తండా, రామచంద్ర నగర్ కొండాపురం గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

## మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలి

**గుండాల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**



:గుండాల మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండల స్థాయి సమావేశం ఎంపీడీవో చండీరాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను సభలో చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులు సమయానికి గుర్తించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సహకారంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సక్రమంగా ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు, మండల స్థాయిలో సమస్యల పరిష్కారానికి మండల సభలు ఎంతో ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు, డిప్యూటీ తహసీల్దార్ నీలిమ, మండల పంచాయతీ అధికారి ఎంఏ సలీం, ఎస్సై తేజం రెడ్డి, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## 4 నుండి 7 వరకు రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 16 తర్వాత వార్తలు ఆత్మకూర్ ఎం**



మండల కేంద్రంలో మే నెల 4 నుండి 7 తేదీల వరకు శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్ణయించారు. గురువారం నాడు రామలింగేశ్వర స్వామి ఆలయం లో కమిటీ సభ్యులు అఖిలపక్ష పార్టీల నాయకు లు చర్చించి పూజారి బాలగంగా దర్ తేదీలలో పూజలు నిర్వహించాలని ఆయన తెలిపారు మే 4 తేదీన గరుడబలి, రాత్రి కళ్యాణం, 5 తేదీన స్వామి వారి కళ్యాణం, 6 తేదీన బొడ్డు రాయికి మహిళల భక్తులచే నీలాభిషేకం ,7 తేదీన గ్రామంలో ఉన్న అమ్మవారి దేవాలయాలకు ఎవరి ముక్కుల తీరుగా వాళ్ళు బోనాలు సమర్పించుకోవాలని కమిటీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి. ధనలక్ష్మి ్మ చందర్ గౌడ్, ఉపసర్పంచ్ మజ్జిగ నరేశ్, రామలింగేశ్వర స్వామి చైర్మన్ పైళ్ల దామోదర్ రెడ్డి ,అఖిలపక్ష పార్టీల నాయకులు యాస లక్ష్మారెడ్డి, బీసు చందర్ గౌడ్, జన్నాయి కోడె నగేష్ ,కోరే బిక్షపతి, ఎలగందుల శ్రీను, అనంత రెడ్డి ,రంగ శ్రీను ,మజ్జిగ నరసయ్య, లోడి సోములు, ఎలగందుల సైదులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేయాలి

**బీబీనగర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని నిరుపేదలకు అందే విధంగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంక రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి సమావేశాన్ని ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు జరుగుతాయని సర్పంచులు ఆ దిశగా కృషి చేయాలని అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి సిఐ ప్రభాకర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అభివృద్ధి పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త**



: పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖా బాబురావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మండల సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ రవీందర్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ, తాసిల్దార్ జగన్మోహన్ మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు లు హాజరు కాగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని పేదల సంక్షేమం,సమగ్ర అబివృదే లక్ష ్యంగా స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి ముందుకెళ్తున్నారని, రానున్న రోజులో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేంచేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్పంచులు గ్రామాల్లోని ప్రధాన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ దినాకర్, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు